మన సమగ్ర

ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 16.05.2026 | సంపుటి : 01 | సంచిక : 130 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 16.05.2026 | Volume : 01 | Issue : 130 | Pages : 12 | Cost : 2/- |

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న

ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్

నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు



- రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,మే 15 :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మిగతా2లో...

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని...



**ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా**

**రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా..**

**రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా**

**సిఎం రేవంత్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మే 15 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయా ల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మిగతా2లో...

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు



- సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

**హైదరాబాద్,మే 15 :** ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే మిగతా2లో...

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల




- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ

# పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




**న్యూఢిల్లీ,మే 15 :** ఊహించి నట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా మిగతా2లో...

## జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

- రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ
- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి



**సంగారెడ్డి,మే 15 :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, మిగతా2లో...

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

- కేశరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు




**హైదరాబాద్,మే 15 :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన మిగతా2లో...




## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

## పెట్రో ధరల పెంపు అనివార్యం

- కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 15 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మిగతా2లో...

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి
- నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
- ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

- బ్రిడ్జిపై నుంచి అదుపుతప్పి కిందపడ్డ ట్రాక్టర్
- ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం



## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్-చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**హైదరాబాద్,మే 15 :**భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమీటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు,అపార్టుమెంట్లు,ప్యాక్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు. జాతీయ హైడ్రాలోజి ప్రాజెక్టు అమలులో ఉత్తమ పనితీరు కనబర్చిన శాఖల్లో తెలంగాణా గ్రౌండ్ వాటర్ విభాగం ఒకటిగా గుర్తింపు పొందడం అభినందనీయమని, ఇకపై భూగర్భ జలాల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు తో మరిన్ని సత్ఫాలితాలూ సాధించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

(మొదటి పేజీ తరువాయి)

దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

**న్యూఢిల్లీ,మే 15 :** నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా ‘నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను‘ అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## పెట్రో ధరల పెంపు అనివార్యం

(మొదటి పేజీ తరువాయి)

మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు.

అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు.

అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు.

అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ,మే 15 :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)

నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం.ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమా సియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతం గా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**బెంగళూరు,మే 15 :** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునీరాబాద్ సమీపంలో బ్రిడ్జిపై వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కిందపడటంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు ఓ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ట్రాక్టర్ కిందకు పడిపోయిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే లారీ ఢీకొట్టడంతో వంతెన పైనుంచి ట్రాక్టర్ కిందపడిందని కూడా అంటున్నారుజ ఈ ప్రమాదంలో ఏడాది చిన్నారి సహా ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. కొప్పల తాలూకా మునీరాబాద్ వద్ద వంతెనపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగే సమయానికి ట్రాక్టర్‌లో 16 మంది ఉన్నారు. మునీరాబాద్ సమీపంలోని హులిగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌లో భక్తులు వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. మృతులను సందూరు, కూడ్లిగి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలాన్ని కొప్పల, విజయనగర ఎస్పీలు పరిశీలించారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 10 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు.సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం సిగ్గుచేటు

- పాత పేరుతోనే కొనసాగించాలి
- ఫేస్ క్యాప్చర్ హాజరు తీసివేయాలి
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**గరిడేపల్లి ప్రజావాణి మే 15:** బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో కొట్లాడి అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పెట్టడం జరిగిందని,దానిని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగించి కొత్తగా జీ రామ్ జీ పెట్టడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో వ్యవసాయ కార్మిక సమావేశం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్ల తిరపయ్య అధ్యక్షతన ఈ రోజు జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శి బాల సైదులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణం అని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత,గత ప్రభుత్వాలు, ప్రభుత్వ పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టి గౌరవించడం జరిగిందని,ఈ ప్రభుత్వం అట్టి పేర్లన్నీ తొలగించి, బిజెపి ప్రభుత్వం తన కిష్టమైన పేర్లను పెట్టి ఆనంద పడుతోందని, పథకాలకు పేర్లను తొలగించినంత మాత్రాన వారి స్థాయి పడిపోదని, ప్రజల మనసులలో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని దానిని బిజెపి ప్రభుత్వం గ్రహించాలని ఆయన అన్నారు. పార్లమెంటులో ఆనాడు వామపక్ష పార్టీలు ఎంపీలు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని దానికి తూట్లు పొడవాలనుకోవడం సహించరాని విషయమని ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే దురుద్దేశంతోటే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని,ఉపాధి హామీ పథకం ఎత్తివేసినా, పేరు మార్చిన ప్రజలుఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పేస్ క్యాపిటల్ విధానం పెట్టడం వలన సైట్ లేక చాలామంది ఫేస్ క్యాప్చర్ గాక గంటల తరబడి బేసిక్స్ చూడాలి వస్తున్నదని కావున దీనివలన ఉపాధి కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నందున వెంటనే తొలగించి గతంలో మాదిరిగానే మస్టర్ల ద్వారా హాజరు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కడియాల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,ఈద నాగరాజు,పంగ ఏదయ్య,మెండే వెంకటేశ్వర్లు, గుండెబోయిన లింగయ్య, కనకయ్య, చిక్కుల్ల సావిత్రి,పిచ్చయ్య,నాగమణి,పద్మ,ఉపేంద్ర, సైదమ్మ, ఎంకమ్మ,తదితరులు పాల్గొన్నారు

# అన్నపూర్ణ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,
- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 15:**పెద్దపల్లి పట్టణ పరిధిలోని అన్నపూర్ణ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం నిల్వల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి నష్టం కలగకుండా భద్రపరచాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లులో హమాలీల పనితీరు, ధాన్యం లోడింగ్ అన్‌లోడింగ్ వ్యవస్థపై కూడా అధికారులు సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ మిల్లులో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే పరిస్థితిలో ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి మే 15:**గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలకు శుక్రవారం గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ సరోజ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎండను దృష్టిలో పెట్టుకుని తెల్లవారుజామున 06 గంటల నుంచి 10గంటల వరకు పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమ్య, టీఏ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జయరాం, ఝాన్సీ, బూలీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

# పంతుళ్ల ద్విపాత్రాభినయం!

- ఇటు బడి బాట.. అటు జన గణన...




**హైదరాబాద్/మన ప్రజావాణి (మే 15):** మండువేసవిలో "అటు బడి బాట" "ఇటు జన గణన" కోసం ప్రభుత్వ పాఠశాలల పంతుళ్లు ద్విపాత్రాభినయం చేయాల్సిన పరిస్థితికి ఏర్పడిందని వాపోతున్నారు. తమ వృత్తి ధర్మానికి ప్రాధాన్యత ఇవ్వాలా, ప్రభుత్వం ఆదేశించిన జన గణనకు ప్రాముఖ్యత ఇవ్వాలా అనే సందిగ్ధంలో ప్రభుత్వ విద్యాసంస్థల ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంతోపాటు, పేద విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు, ప్రభుత్వ విద్య వ్యవస్థ పరిపుష్టి చేయడానికి మే 14 నుంచి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విధులు నిర్వహించే పాఠశాలల అభ్యున్నతి, విద్యార్థుల చేరిక కోసం కచ్చితంగా ఆ కార్యక్రమానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఇదే సమయంలో "జన గణన" కార్యక్రమాన్ని అమలు చేసే బాధ్యత కూడా ఉపాధ్యాయుల తలకెత్తడంతో అటు బడిబాట.. ఇటు జన గణన... ఒకే సమయంలో నిర్వహించడం ఎలా అంటూ ఉపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారు. జనగణన కోసం ఉదయం పూట ప్రస్తుతం గృహ గణన నిర్వహిస్తుండగా, ఇప్పటికే అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ఇక బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలని హెడ్మాస్టర్లు, మండల విద్యాధికారులు ఆదేశాలు ఇస్తుండడంతో, రెండు పనులు ఒకేసారి ఎలా చేయాలంటూ ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు మండుతున్న ఎండలు ఉపాధ్యాయులకు మరో సమస్యగా మారుతున్నాయి. బడి బాట కార్యక్రమం కోసం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించడం, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి ఒప్పించడం, అలాగే పాఠశాలల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకోవడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పక్షం రోజుల పాటు తమకు ఇతర విధులు నిర్వహించకుండా కేవలం బడిబాట కార్యక్రమం అప్పగిస్తే కొంత అనుకూలంగా ఉండేదని, ఇదే సమయంలో జన గణన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించడంతో, రెండు రకాల పనులను ఒకే సమయంలో నిర్వహించడం కష్టతరంగా మారిందని, ఏ పని కూడా పూర్తిస్థాయిలో నిర్వహించలేని పరిస్థితి నెలకొందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఒకేసారి రెండు కార్యక్రమాలతో ఇబ్బంది**

బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభానికి రెండు మూడు రోజుల ముందు ఉండేది. ఈసారి బడిబాట కార్యక్రమాన్ని ఇలా ముందస్తుగా పెట్టి, అటు జనగణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను పాల్గొనమనడం బడిబాట కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుంది. ప్రభుత్వంగా మేము ముందస్తుగా బడిబాట కార్యక్రమం పెట్టిన ఉపాధ్యాయులు విద్యార్థులను చేర్పించలేకపోయారని ఉపాధ్యాయుల మీద అపవాదు తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లుగా కనబడుతుంది. ఇప్పటికే జనగణ విధులు పనిచేసే చోట కాకుండా వేరే ఇతర ప్రాంతాల్లో కేటాయించి ఇబ్బందులకు గురి చేస్తుంటే, ఇలా బడిబాట కార్యక్రమంలో పాల్గొనమనడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం ఆలోచించాలి.

# ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి మే 15:**గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్ నీ కీతవారిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాందిమియా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కీత సోమయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి నర్సింగు వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి వార్డు సభ్యులు షేక్ మీరా బండారు సైదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తో గరిడేపల్లి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ వ్యతిరేక శక్తులను అరికట్టడం, యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచడం, ప్రజలకు భద్రతాభావం కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, పోలీస్–ప్రజల మధ్య సమన్వయం మరింత బలపడాలని నాయకులు ఆకాంక్షించారు.

# శ్రీశైలం నిరుపేదల పోరాటం రెండో రోజుకు చేరిక: అధికారుల వేధింపులపై ఆగ్రహం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 15 (ప్రజావాణి):**AITUC, CPI ఆధ్వర్యంలో కదలివచ్చిన సుమారు 100 మంది బాధితులు తమ వివరణ పత్రాలను సిద్ధం చేసుకుని పోరాటాన్ని ఉధృతం చేసిన కాలనీ ప్రజలు శ్రీశైలం ప్రాజెక్టు:శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో దశాబ్దాలుగా నివసిస్తున్న నిరుపేదలకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడంపై ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నాయి. నిన్న తహశీల్దార్ కార్యాలయానికి భారీగా తరలివెళ్లిన బాధితులు, నేడు రెండో రోజు కూడా తమ నిరసనను కొనసాగించారు. ముగిసిన రెండో రోజు నిరసన -- ముఖ్యాంశాలు:నేడు ఉదయం సుమారు 100 మందికి పైగా కాలనీ నివాసులు ఏకమై శ్రీశైలం ప్రాజెక్టు AITUC, CPI కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ తమ గోడును నాయకులకు విన్నవించుకుని, అధికారులకు సమర్పించాల్సిన వివరణ పత్రాలను సామూహికంగా సిద్ధం చేసుకున్నారు. నిన్నటి మాదిరిగానే నేడు కూడా ప్రజలందరూ ఐకమత్యంతో తరలిరావడం విశేషం.కె. నాగిరెడ్డి గారి హెచ్చరిక:ఈ సందర్భంగా AITUC ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి మాట్లాడుతూ.. "పేద ప్రజల పొట్ట కొట్టేలా రెవెన్యూ అధికారులు వ్యవహరించడం దుర్మార్గం. వరుసగా రెండో రోజు కూడా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వివరణ పత్రాలు సిద్ధం చేసుకున్నారంటే వారిలో ఎంత ఆవేదన ఉందో అర్థం చేసుకోవాలి. తక్షణమే ఈ నోటీసుల ప్రక్రియను నిలిపివేసి, పేదలకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్తాం" అని హెచ్చరించారు. పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో AITUC, CPI నాయకులతో పాటు కాలనీ నివాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల తీరుకు వ్యతిరేకంగా గళమెత్తారు

# మాట ఇస్తే నిలబెట్టుకుంటాం

- బాలికల కళాశాల మైదానాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**మంథని నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:**తమది చేతల ప్రభుత్వం అని ఒకసారి మాట ఇస్తే దాన్ని కచ్చితంగా నిలబెట్టుకుని తీరుతామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా జరిగిన కార్యక్రమంలో చైర్మన్ కళాశాల మైదాన అభివృద్ధికి మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ లతో కలిసి కళాశాల మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వల్ల ఆటలకు అనుకూలంగా లేదని, తాను మైదానాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి గ్రావెల్ నింపి ఆటలకు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన నిధులను అంచనా వేయాల్సిందిగా మున్సిపల్ ఏఈ మౌనికను ఆదేశించారు. కొద్దిరోజుల్లోనే మైదానంలో పెరిగిన తుమ్మలు , పిచ్చి మొక్కలను తొలగించి అనంతరం గ్రావెల్ నింపుతామన్నారు. మైదానం అభివృద్ధి చేసిన అనంతరం మళ్లీ తానే వచ్చి ప్రారంభిస్తామన్నారు. చైర్మన్ వెంట కౌన్సిలర్లు పెంటరీ రాజు,మారుపాక నిహారిక, జంబోజు సమ్మయ్య ఉన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని మనమిత్ర వాట్సప్ ద్వారా దర్శనం మరియు ఆర్జితసేవా టికెట్లు

- మనమిత్ర వాట్సప్ నందు అందుబాటులో శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు
- దర్శనాలతో పాటు మొత్తం 18 రకాల సేవాటిక్కెట్లను మనమిత్ర ద్వారా పొందే అవకాశం
- విరాళాలు కూడా మనమిత్ర ద్వారా చెల్లించే సౌకర్యం
- మనమిత్ర ద్వారా పరోక్షసేవా టికెట్లు కూడా పొందే సదుపాయం
- కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 15 (ప్రజావాణి):**శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు కూడా మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. దర్శనాలతో పాటు మొత్తం 18 రకాల సేవాటికెట్లను మనమిత్ర వాట్సప్ ద్వారా పొందేఅవకాశం ఉందన్నారు. అదేవిధంగా విరాళాలు కూడా ఈ మనమిత్ర వాట్సప్ ద్వారా చెల్లించే వీలు కల్పించబడిందన్నారు. భక్తులకు మనమిత్రపై అవగాహన కల్పించేందుకు క్షేత్రపరిధిలో విస్తృతంగా మనమిత్ర బోర్డులను ఏర్పాటు చేయబడటం జరిగిందన్నారు. అదేవిధంగా క్యూ కాంప్లెక్సు ఎదురుగా మనమిత్ర సహాయ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇంకా సి.ఆర్.ఓ కార్యాలయం, గణేశసదన్ మొదలైనచోట్ల కూడా మనమిత్ర సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర ద్వారా పొందవచ్చునని, శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షం గా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు ఇంకా వారు మాట్లాడుతూ ఆయా పౌరసేవలను సమర్థ వంతంగా, వేగంగా,పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ వాట్సాప్ ద్వారా శ్రీశైల దేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతి శీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామి వారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 18 ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి కోరారు.

# మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పరీక్ష ఫలితాల విడుదల హర్షనీయం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**2023 వ సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష పూర్తయిన రెండు సంవత్సరాల తర్వాత అనేక అవరోధాలను కోర్టు తీర్పు పూర్తయిన అనంతరం ఎంపిహెచ్ఏ (ఫ్) యొక్క ఫలితాలు విడుదల చేసినందుకుగాను నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సెక్రెటరీ ఎన్ సందీప్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు .అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ రెగ్యులర్ ఉద్యోగం లేక, చాలీచాలని వేతనాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయం హర్షించదగినని పేర్కొన్నారు, మెరిట్ జాబితాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క సర్వీస్ వెయిటేజ్ మార్క్స్ కొంతమందికి యాడ్ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారికి న్యాయం చేకూరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, వీలైనంత త్వరగా నియామక ప్రక్రియను పూర్తి చేసి నియామకాలు చేపట్టాలని,ఇంకా వివిధ కేడర్లలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్, ట్రెజరర్ శివ, సభ్యులు దేవయ్య, హరీష్, విజయ్, విజయ కుమారి, కృష్ణవేణి, సునీత రాజ్యలక్ష్మి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

## పుస్తకాలకు మించిన నేస్తాలు లేరు



**మంథని నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:**మనిషికి పుస్తకాలను మించిన స్నేహితులు లేరని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జరిగిన లైబ్రరీ డే లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ జ్ఞానాన్నీ అందించేది పుస్తకాలే అన్నారు. నేటి కాలంలో డిజిటల్ మాయలో పడి పుస్తకాలకు అందరూ దూరం అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట సేపు ఏదైనా ఒక పుస్తకం చదివేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు పెంటరీ రాజు, మారూపాక నిహారిక, జంబోజు సమ్మయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షుని అరెస్ట్



**మంథని నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంత్రి డివిజన్ అధ్యక్షులు గోగుల రాజు రెడ్డిని శుక్రవారం ఉదయం మంథని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గోగుల రాజు రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారులని అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు కనీస గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అరెస్టును మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బేషరతుగా చీమ శ్రీనివాస్ ను ఉద్యమ నాయకులందరినీ విడిచిపెట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరంతో సంబంధం లేని కొందరు వ్యక్తులు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు తమను అరెస్టు చేశారని తెలిపారు.

## బూర్గంపహాడ్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయినా మంద నాగరాజుకు , భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ ) ఆధ్వర్యంలో ఘన సన్మానం



**బూర్గంపహాడ్/ మండల ప్రతినిధి/ప్రజావాణి / శుక్రవారం/మే 15.** బూర్గంపాడు మండలం,సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మంద.నాగరాజును సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో, శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి సబ్కం.నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, సర్పంచ్ గా ఎన్నికైన అతి తక్కువ కాలంలోనే మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. మండలంలోని18 పంచాయతీల సర్పంచులు మీ మీద మహోత్తరమైన బాధ్యతను పెట్టారని , వారి నమ్మకాన్ని మరింత కాపాడాలని అన్నారు. గ్రామ సర్పంచుల యొక్క సమస్యలను తన సొంత సమస్యగా భావించి సమస్య పరిష్కారంలో ముందుండాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాజీలేని నాయకుడుగా ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం యాదవ్, సిపిఐ నాయకులు మల్సూర్ యాదవ్ ,భూక్యా.నాగేశ్వరరావు, కుంజ.నాగరాజు,సింగబోయిన వెంకటేశ్వర్లు,భూక్య శ్రీను, సోడే వంశి, రెంటల.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘాల ఎన్నికల్లో మహమ్మద్ యూసుఫ్



**కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 15:**సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలో రాజకీయంగా పోటా పోటీ వాతావరణం నెలకొంది.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న యువ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ లల్లూ పేరు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అనుచరుడిగా గుర్తింపు పొందిన యూసుఫ్ లల్లూ, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ, అధికారంలో లేకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన ఆయన,పలు ఉద్యమాల్లో పాల్గొని కేసులను కూడా ఎదుర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న నాయకుడిగా స్థానికంగా గుర్తింపు పొందుతున్నారు.సామాజిక,రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న మహమ్మద్ యూసుఫ్ లల్లూ,రాబోయే సహకార సంఘాల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన శాయంపేట వర్కింగ్ జర్నలిస్టులు



**ప్రజావాణి శాయంపేట:** మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ వై. సుధాకర్ రెడ్డిని శాయంపేట వర్కింగ్ జర్నలిస్ట్ మిత్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సీఐకి శుభాకాంక్షలు తెలియజేసి, శాయంపేట మండలంలోని ప్రజా సమస్యలు, శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.సీఐ వై. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పోలీస్ శాఖకు జర్నలిస్టులు అందించే సమాచార సహకారం సమాజానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో శాయంపేటకు చెందిన పలువురు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొని నూతన సీఐకి శాలువాతో అభినందనలు తెలిపారు.

## మంథని ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా జబ్బార్ ఖాన్

**మంథని,మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి మే15 :**పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ ను నియమించుకున్నారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా కొడారి మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా మహావాది సతీష్ కుమార్, గౌరవాధ్యక్షుడిగా బొల్లవరం విజయానందరావు,వెల్మరెడ్డి శ్రీనివాస రెడ్డి,కోశాధికారిగా చేరాల రవీందర్,సహాయ కార్యదర్శులుగా చిప్ప రాజేష్, గిరివేణి రాకేష్,ప్రచార కార్యదర్శిగా చెలుకల యుగంధర్,కార్యవర్గ సభ్యులుగా కాశీపేట శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్,మాదేశి శ్రావణ్,ఆకుల రాజు, రామడుగు సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ. సంవత్సర కాలంలో ఏర్పాటైె అంచెలంచెలుగా ఎదుగుతున్న డివిజన్ ప్రెస్ క్లబ్ ఇదే స్థాయిలో మంథని, కమాన్‌పూర్,ముత్తారం మండలాల



స్థాయిలో గొప్ప పేరుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీనియర్ పాత్రికేయుడు అక్కల నారాయణ మాట్లాడుతూ నూతన కమిటీ పాత్రికేయులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.సంవత్సర కాలం క్రితం ఏర్పాటైన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులందరి కృషితో ముందుకు సాగుతుందని తెలిపారు.ఒక సంవత్సరం సమయంలో కొన్ని పొరపాట్లు జరిగినా వాటిని అధిగమించి, గతంలో ఎదురైన ఆటుపోట్లు తట్టుకొని ఇకపై అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా మెజారిటీ సభ్యుల అభిప్రాయాల మేరకు క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెడగొని రాజమౌళి గౌడ్,మల్యాల దేవేందర్, అనుము వీరస్వామి,ఎగోలపు సంతోష్ గౌడ్,అమ్ము శ్రీనివాస్, కాసర్ల శంకర్, ఎండి సుభాన్,రావుల రాజ్‌కుమార్,మంథని లక్ష్మణ్, మాటేటి కుమార్,సడవలి,కాసు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నెముకని ప్రగల్భాలు పలకడం కాదు...!

- ఆచరణలో అన్నదాతకు అడుగడుగునా అడ్డంకులే..!
- పెట్టుబడులు ఎరువుల ధరలు ఏటాకు 20-30 పెంపు..!
- కనీస మద్దతు ధర ప్రకటన అంతంత మాత్రమే..!
- 13 రకాల పంటల మద్దతు ధర ప్రకటన కంటితుడుపు చర్య కన్నా అధ్వానం.!
- మోడీ సర్కార్ మోసకారితనం..!







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 15:**రైతే దేశానికి వెన్నెముక అని ఘనంగా ప్రసంగాలు దంచే మోడీ ప్రభుత్వం,ఆచరణలో అన్నదాతలను అడుగడుగు నా ఆశాభంగానికి గురి చేస్తోంది. పెట్టుబడులు , ఎరువుల ధరలు ఏటేటా 20 – 30 శాతానికి పైబడి పెరిగి పోతుంటే , కనీస మద్దతు ధరల ప్రకటన మాత్రం ఇంకా అరకొరగానే అఘోరిస్తోంది.బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం 13 రకాల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు కంటితుడుపు చర్య కన్నా అధ్వానం. వాస్తవ పరిస్థితుల పట్టింపు లేకుండానే ఏదో తూతూ మంత్రపు తంతుగా ఉంది. రెండు వారాల క్రితం ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన లెక్కలు తాజాగానే ఉన్నాయి. ఆ భారాన్ని తట్టుకునే స్థాయిలోనైనా పంటలకు కనీస మద్దతు లేకపోవటం రైతుల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని , నిర్పూచీతనాన్ని తేటతెల్లం చేస్తోంది. 2026 –27 సీజనుకు గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు క్షేత్రస్థాయి పరిశీలనను గానీ , రైతు సంఘాల విజ్ఞప్తులను గానీ కొంత మాత్రంగానైనా ప్రతి బింబించటం లేదు. గతేడాది తో పోలిస్తే ఎరువులు , పురుగుల మందుల ధరలు 30 శాతం దాకా పెరిగాయి. ట్రాక్టరు , ఇతర యంత్ర ఉప కరణాల నిర్వహణ వ్యయం , అద్దెలూ పెరిగాయి. త్వరలో డీజిలు ధర పెరగనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. అమెరికా సృష్టించిన యుద్ధ బీభత్సం ఇప్పటికే ఎరువులు, ఇతర సామగ్రి ప్రియం అయి పోవటానికి కారణమైంది. ఎల్ నినో పరిస్థితులు ఏర్పడి , ఈ ఏడాది వర్షపాతం తగిన స్థాయిలో ఉండకపోవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రైతాంగం పట్ల ప్రేమ ఉన్న ఏ ప్రభుత్వమైనా ఏం చేయాలి..? దేశంలో 60 శాతం గ్రామీణ ప్రాంతానికి ఆదరువుగా నిలుస్తున్న వ్యవసాయానికి వెన్ను దన్నుగా నిలవాలి. రైతుకు భరోసా ఇచ్చే సహాయ సహకారాల ప్రణాళికతో ముందుకు రావాలి. కానీ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులనుమార్కెట్టుకు,పరిస్థితులకు వదిలేసి,చోద్యం చూస్తున్నాయి. కాబట్టే , ఇప్పటికే యుద్ధం కారణంగా నెలకొన్న పరిస్థితులకు వ్యవసాయోత్పత్తుల ఎగు మతులు ఆగిపోయి , మన రైతులు దారుణంగా నష్ట పోయారు. దానికి ముందు అమెరికా విధించిన టారిఫ్‌లకూ అన్నదాతలు బలయ్యారు. అప్పుడూ , ఇప్పుడూ మోడీ ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తోంది తప్ప , రైతులను ఆదుకునే ఆచరణకు పూనుకోలేదు. అలాంటి స్పృహ కొంత ఉన్నా , క్వింటా ధాన్యానికి గతేడాది కన్నా రూ. 72లు మాత్రమే పెంచి , చేతులు దులుపుకొని ఉండేది కాదు. మొక్కజొన్నకు రూ. 10 లు , పెసలుకు రూ. 12 లు మాత్రమే విదిల్చి ఉండేది కాదు. కొన్ని పంటల ధరలు వందల్లో పెంపు కనిపిస్తున్నా , పెరిగిన ఖర్చుతో పోలిస్తే మద్దతు అనేది ప్రహసనంగానే అనిపిస్తోంది. నిజానికి ఆహార పంటల సాగు చాలా కాలంగా సంక్షోభంలో ఉంది. స్వామి నాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి 2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని , ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి , దానికి 50 శాతం జోడించి-పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం..! పాలకులు దీనిని పట్టించు కోకపోగా , సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే , ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే , మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టాను సారానికి వదిలేస్తోంది. లోప భూయిష్టమైన , నిర్లక్ష్య పూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వస్తి పలకాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయోత్పత్తులకు పెద్దఎత్తున రాయితీలు , ప్రోత్సాహకాలు ఇచ్చి ముందుకు సాగుతుంటే , భారత రైతాంగానికి భారాల ముకుతాడు వేయటం దారుణం. దేశ సౌభాగ్యానికి , ఆరోగ్యానికి రైతు ఒక కీలకమైన పాత్రధారి అని గుర్తించి , వ్యవసాయ రంగాన్ని బలంగా నిలబెట్ట టానికి చిత్తశుద్ధితో వ్యవహరించాలి. గట్టి చేతలు లేని ప్రతి వట్టి మాటా మోసకారితనంగానే మిగులుతుంది..!

## కళాశాలలో చేరండి... ఉత్తమ మార్కులు సాధించండి

- ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్.

**కమాన్ పూర్ మన సమగ్ర ప్రజావాణి మే 15.**ఉత్తమ బోధన గల కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరి ఉత్తమ మార్కులు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ కోరారు.శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ విద్య ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా లైబ్రరీ డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ కళాశాల లైబ్రరీలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, సూచిక గ్రంథాలు,పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. పుస్తకాలు విజ్ఞానానికి ద్వారాలని,లైబ్రరీ విద్యార్థుల మేధో వికాసానికి కేంద్రబిందువుగా నిలుస్తుందని అన్నారు.ఈ



కార్యక్రమానికి హాజరైన రాఘవపూర్ సర్పంచ్ టి. చామంతి మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ఉన్న ప్రాముఖ్యత తగ్గలేదని తెలిపారు.మంచి పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత చరిత్రలు, విజ్ఞాన సర్వస్వాలు,పోటీ పరీక్షల పుస్తకాలు కూడా చదవాలని సూచించారు.విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు డి. యాదగిరి మాట్లాడుతూ లైబ్రరీ ఒక జ్ఞాన నిలయమని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా శక్తి, భాషా పటిమ, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అమ్మ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల చైర్‌పర్సన్ నంది శిరీష కార్యక్రమానికి హాజరై కళాశాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి,నాణ్యమైన విద్యా వాతావరణం కల్పన, మరియు కళాశాల పురోగతికి అవసరమైన అన్ని విధాల సహాయం చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు.కళాశాల మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహించారు.కళాశాల లైబ్రేరియన్ కె.నగేష్ మాట్లాడుతూ... కళాశాల లైబ్రరీలో ఇంటర్ పాఠ్యపుస్తకాలతో పాటు, ఇప్సెట్ నీట్,గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు లైబ్రరీని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జాలిగాం రమేష్,బి వంశీ,వసీం, సంజీవ్,బాబురావు, మధుసూదన్,చిరంజీవి, శశికళ,కృష్ణ మోహన్ రావు, వినోద,లక్ష్మి,లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

- డాక్టర్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 15**పెద్దపల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసరి మమతా రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆమె సూచించారు.వేడుకల సందర్భంగా నాయకులు పూలమాలలు, శాలువాలతో డాక్టర్ మమతా రెడ్డిని



ఘనంగా సన్మానించారు. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడగా, పార్టీ కార్యకర్తలు నినాదాలతో సందడి



చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ వెన్నం రవీందర్ పార్టీ ఇంచార్జీ ఉప్పు రాజ్ కుమార్ మాజీ ఎం పి టి సి మార్కు లక్ష్మణ్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టుపల్లిలో బిఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రేగా కాంతారావు..

- రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే -- కాంగ్రెస్‌పై రేగా ఫైర్...
- రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంది -- రేగా
- బిఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి -- కార్యకర్తలకు రేగా పిలుపు..
- భట్టుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమావేశం..



**ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజకవర్గం మే 15 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పినపాక అభివృద్ధి ప్రదాత శ్రీ రేగా కాంతారావు ప్రారంభించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం సాంబయ్య అధ్యక్షతన, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభం కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భేదాభిప్రాయాలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరోనా పరిస్థితుల్లో కూడా రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు సకాలంలో అందించామని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు సకాలంలో అందకపోవడమే కాకుండా వడ్ల కొనుగోలులో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. యూరియా కట్టలపై యాప్ విధానం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరిస్థితులే త్వరలో తెలంగాణలో కూడా ఎదురుకానున్నాయని అన్నారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డి వెంకటరెడ్డి, బైరిశెట్టి చిరంజీవి, కొమరం రాంబాబు, సర్పంచ్ బట్టలు సందీప్, ఉపసర్పంచ్ బుడగం రాము, ఉప్పల శ్రీధర్, ముద్దం సతీష్, ఉప్పల ఆదినారాయణ,ఓర్సు సత్యనారాయణ, కుంటిగొర్ల వెంకన్న, బిర్ర విష్ణు, ఏగ్గడి భాస్కర్, కుంచం వీరన్న, గవిని లింగయ్య , సుర మధు , కరకాపల్లి శ్రీను ఈసం నాగమణి, ఉప్పలి కాంతారావు ,ఓర్సు భాస్కర్, ఉప్పలి సాంబశివరావు, ఈసం శంకరయ్య ,శివరాత్రి సాంబశివరావు, తో లేం రాంబాబు, లక్ష్మీరాయణ, ప్రభాకర్, శ్రీదేవి , సోషల్ మీడియా వారియర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# మైలారం గ్రామంలో సోలార్ సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళము అప్పగింత



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్, , ఉప సర్పంచ్, కార్యదర్శి , వార్డు సభ్యులు, కలిసి కమిటీ వేసి తిర్మాణం చేసి 25000 లను సమకూర్చారు ఈ మొత్తాన్ని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి,ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ ల సమక్షంలో సీసీ కెమెరాల టెక్నీషియన్ అనిల్ కు డబ్బులు అందజేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ అనుమానాస్పద కదలికల గుర్తింపు మరియు ప్రజల భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి గ్రామంలోని గ్రామ పెద్దలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు కార్యక్రమానికి సహకరించాలని నేరాల నియంత్రణలో పోలీసులకు భాగస్వాములు కావాలని సీఐ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

# తొగర్పల్లి గ్రామంలో కే జే ఎస్ కంపెనీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు దామోదర్ రాజనర్సింహ





**మన ప్రజావాణి మే 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్పల్లి గ్రామంలో కే జె ఎస్ ఇండియా ఎఫ్ ఎం సి జి యూనిట్ – II ను ప్రారంభించారు. ప్రత్యక్షంగా 1551 మందికి, పరోక్షంగా సుమారు 5000 మందికి ఉద్యోగం , ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సుమారు 650 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న ఈ కంపెనీకి మంత్రులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ గా పటాన్ చెరు గుర్తింపు పొందిందన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధిని కల్పించే విధంగా కంపెనీ లను ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇంత పెద్ద పరిశ్రమ ఏర్పాటుచేసిన కే జె ఎస్ ఇండియా యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి: జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 15:**పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఆధునిక గ్రంథాలయ భవనం నిర్మాణం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా విశేష స్పందన పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమాలలో ఐదవ రోజు గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి అనే అంశంపై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పఠన చర్చా వేదికలు, గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది మాత్రమే కాకుండా పఠన సంస్కృతికి మార్గదర్శిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం సుమారు రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు పుస్తక పఠనానికి ప్రశాంతమైన కేంద్రాలని, రీడర్స్‌తో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో మొత్తం 253 పుస్తక ప్రదర్శనలు, 224 పఠన--పుస్తక సమీక్షా సమావేశాలు, 171 అంశాధారిత చర్చలు, 143 గ్రంథాలయ--డిజిటల్ లైబ్రరీ అవగాహన కార్యక్రమాలు, 27 పుస్తక దాన కార్యక్రమాలు నిర్వహించగా, మొత్తం 1,969 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ప్రాథమిక స్థాయి, హైస్కూల్ స్థాయి పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె తన విద్యార్థి దశను స్మరించుకుంటూ, ఈ గ్రంథాలయమే నన్ను, నా కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకువచ్చింది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.ప్రతి పాఠశాలలో పఠన సంస్కృతిని అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానార్జనతో పాటు విలువలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలను విజయవంతం చేసిన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రంథపాఠకులు, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సి.హెచ్. మల్లేష్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, జి. కవిత, స్థానిక కౌన్సిలర్ కమల్, గ్రంథపాఠకులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల అరెస్ట్ దుర్మార్గం

- ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**చెన్నారావుపేట మే 15 ప్రజావాణి :**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కొడగాని రాజీరు తీవ్రంగా ఖండించారు.?ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శీనన్న పిలుపుమేరకు.. శుక్రవారం నాడు చేపట్టదలచిన సీఎం ఇల్లు, సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా చెన్నారావుపేట పోలీసులు ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేశారు.?ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జూన్ 2వ తేదీ లోపు ఉద్యమకారులను గుర్తించి ఐడెంటిటీ కార్డులు, 250 గజాల నివాస స్థలం, నెలవారీ పిన్షన్ అందించాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు

# పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.





**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి మే 15:**బక్రీద్ పండుగ ఈ నెల 27న సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు.శుక్రవారం పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసి,వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు.సీపీ మాట్లాడుతూ...బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,ప్రతి వాహనం,పశువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు.పండుగ సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,సుల్తానాబాద్ సీఐ రంజిత్, సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



**ప్రజావాణి శాయంపేట :**మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను తెల్లవారుజామునే ముందస్తు అరెస్టు చేసి శాయంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ టౌన్ అధ్యక్షుడు రంగు మహేందర్ మండల కార్యదర్శి ఎండి రఫీ, ని స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలతో కూడిన పాలన నడుస్తుందని కనీసం తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మనోవేదన కు గురి చేస్తున్నా రేవంత్ రెడ్డి వెంటనే గద్దె దిగాలని లేకుంటే ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను అమలు చేయాలని 250 గజాలు ఇంటి స్థలం 25 వేల పెన్షన్ గౌరవ వేతనం అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిలో భాగంగా అక్రమ అరెస్టుచేసి స్టేషను కు తరలించడం సిగ్గుచేటని అన్నారు వెంటనేహామీలను అమలుచేయాలని లేకపోతేతగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు

# ప్రజల వద్దకే విద్యుత్ సేవలు

- సమస్యల పరిష్కారమే 'కరెంటోళ్ల జనం బాట' లక్ష్యం
- పెద్దకొండామర్రిలో ఇంటింటా పర్యటించిన ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు





**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 15:**గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ మదనపల్లి సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పెద్దకొండామర్రి గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల నివారణ చర్యలపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్, విద్యుత్ అంతరాయం,లైన్ల మరమ్మతులు, మీటర్ల సమస్యలు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులకు ఎస్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.వ్యవసాయ పొలాల వద్ద ఉన్న స్టార్టర్లు, విద్యుత్ మోటార్లు, ఎర్తింగ్ వ్యవస్థల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సహకార సంఘం ఎన్నికలను తక్షణమే నిర్వహించచలి

- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ కి రాత పూర్వక వినతి పత్రం...



**బూర్గంపహాడ్ /మండల ప్రతినిధి / మన ప్రజావాణి/ శుక్రవారం మే 15,.**రాష్ట్ర రైతు సంఘం పిలుపు లో భాగంగా రైతు సంఘం నాయకులు పాండవుల బిక్షం మరియు సపకం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా పాలకవర్గాన్ని కొనసాగించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 13 మంది పాలకమండలి సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవిలో నామినేట్ చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కాబట్టి తక్షణమే సహకార సంఘం ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరగాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం బూర్గంపాడు మండలం రైతు సంఘం కార్యదర్శి ,సపకం నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు దాసరి మల్సూర్, భూక్యా.శీను, భూక్య నాగేశ్వరరావు, కుంజ నాగరాజు సింగబోయిన వెంకటేశ్వర్లు, ఎట్టి భద్రు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన జిల్లా అధికారులు



**మంత్రి నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:**మంథని మండలం గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అధికారులు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మల్లేష్ మాట్లాడుతూ కూలీలు అధిక సంఖ్యలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారంగుల సురేష్, ఏపీ డి సత్యనారాయణ, ఏపీవో సదానందం, టి ఏ సత్యం, కార్యదర్శి స్రవంతి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు : సీఐ సాయి ప్రసాద్



**మన ప్రజావాణి చౌడేపల్లి మే 15:**చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిపై గురువారం నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో రహదారి నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవిస్తోందన్నారు.రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, లైసెన్స్ లేని డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పలు వాహనాలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ వినియోగించాలి

- అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిన్నరెడ్డప్ప సూచన



**మన ప్రజావాణి చౌడేపల్లి మే 15 :**సమాజంలో చోటుచేసుకుంటున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల మహిళలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిన్నరెడ్డప్ప సూచించారు. శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో మహిళలకు మహిళల భద్రత, మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్న వారు ఎవరైనా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రతి మహిళ తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అపరిచిత ప్రాంతాల్లో లేదా ప్రమాదకర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం మహిళల పాత్ర, అసాంఘిక కార్యక్రమాల నివారణ, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నీ మర్యాదపూర్వకంగా కలిసిన

- నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్



**బెజ్జంకి, మే 15 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన లింగాల శ్రీనివాస్ బెజ్జంకి మండల నాయకులతో కలిసి మానకొండూరు శాసనసభ్యులు, ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన అధ్యక్షుడిని లింగాల శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మాజీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, టెంపుల్ చైర్మన్ జిల్లా ప్రభాకర్, బైర సంతోష్, శానకొండ శరత్, రావుల నరసయ్య, బొనగం రమేష్, సంపత్ రెడ్డి, ఐలయ్య, ప్రభాకర్, బోనగిరి శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం వద్ద బైరాయించిన దళిత బంధు బాధితులు స్పందించిన చైర్మన్

- దళిత బంధువు వెంటనే మంజూరు చేయాలని వినతిపత్రం
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట మే 15 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన దళిత బంధు బదులు స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసే దళిత బంధు పథకం కొంత మంది పూర్తి దళిత బంధు అందిందని కొందరికి 2వ విడత అందాలని సంబంధిత అధికారులతో దళిత బంధు అందరికీ అందేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కాన్సిలర్స్ చింతల శ్రీనివాస్,చంద రాజులక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కుళ్లిపోయిన కోడిగుడ్లతో కేక్...?

- సూచి శుభ్రతలు పాటించని బేకరీలు..?
- ప్రమాదకరమైన రసాయనాలతో కేక్ తయారీ..
- ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆదేశాలు బేకతార్..
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బేకరీ షాపుల యజమాన్యులు..?
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న బేకరీ షాపులు...?
- ఎలుకలకు పందికొక్కులకు ప్రధాన నిలయంగా బేకరీలు..?
- ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు శూన్యం..?





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 15**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుమారు 20 నుంచి 30 బేకరీలు ఉన్నాయి. వాటిలో సుచి శుభ్రతలు కరువయ్యాయి. బేకరీలో కేక్ తయారీ విధానం చూసే జీవితంలో కేక్ నే కాదు దాని మాట చెబితే వాంతికి వస్తుంది. ఎలుకలకు పందికొక్కులకు నివాసంగా బేకరీలు. అవి విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తూ ఉంటాయి. వాటికి నచ్చిన ఐటెం ను తిని వదిలేస్తాయి. బేకరీ యజమాన్యుడు అలాంటి వాటిలో కొన్నింటిని బయటపడవేసి మరికొన్నింటిని షాపులో పెట్టి అమ్ముతుంటారు. అలాగే కేక్ తయారీలో ప్రమాదకరమైన రసనాలతో కూడిన వాటిని వాడుతూ కేక్ తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బేకరీ షాపు యజమాన్యులు. అప్పుడప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ నియమ నిబంధనలు పాటించాలని లేకుంటే మీ షాపు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినప్పటికీ షరా మామూలే యదా విధంగా కేకులు తయారు చేస్తారు. బేకరీలలో గుడ్ ఫ్రై డే , డిసెంబర్ 31 , న్యూ ఇయర్ వేడుకలకు అడ్డగోలుగా కేకులు తయారుచేసి రోడ్లపై పెట్టి అమ్ముతున్న పట్టించు కోని ఫుడ్ సేఫ్టీ అధికారులు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ వారి మాటలను పెడచెవిన పెడుతున్నారు. బేకరీలలో చాలా రోజులుగా ఫ్రిజ్లలో ఐస్ క్రీమ్ కేకులు పెడతారు అందులో పాతవి కొత్తవి అన్నీ పెడతారు. పాత వాటికి కాలం చెల్లి వాటి దుర్వాసనల వల్ల కొత్త కేకులపై ఎఫెక్ట్ పడు తుందని కేక్ ఎక్కువగా తినే ప్రియులు వాపోతున్నారు. మరి కొన్ని షాపులలో కాలం చెల్లిన చాక్లెట్లు అమ్ము తున్నారు. ఏ బేకరీ లో చూసిన శుభ్రతలు కానరావు..? ఎక్కడపడితే అక్కడ కుళ్ళిపోయిన కోడిగుడ్లు వాడటం , వాటి నుంచి కార్య రసంతో షాపులో దుర్వాసనలు రావడం , షాప్ సిబ్బంది శుభ్రంగా ఉండకపోవడం ,స్నానాలు సరిగా చేయకపోవడం , చేతులను శుభ్రంగా కడుక్కోకపోవడం , బేకరీలో వాడుతున్న పరికరాలను శుభ్రం చేసుకోక పోవడం,వాటిని అలాగే వాడటం , ఫుడ్ సేఫ్టీ అధికారుల నిబంధనలను తుంగలో తొక్కుతున్న బేకరీ షాప్ యాజమాన్యులు. వీటి వలన ప్రజలు రోగాల పాలై ఆస్పత్రిలో చుట్టూ తిరుగుతూ వళ్ళు గుల్ల చేసు కుంటున్నారు. డాక్టర్లు చెక్ అప్ చేసి ఫుడ్ పాయిజన్ అయిందని ఇలాంటి వాటిని తినడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని వీటితో ఇతర వ్యాధు లు సోకే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు సరైన తనిఖీలు నిర్వహించి అట్టి షాపుల లైసెన్సులను రద్దు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బేకరీలను సీజ్ చేయాలని భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలతో నైనా బేకరీ షాప్ యజమానులు వారి తీరు మార్చుకోవలని కోరుకుందాం.

# వడ్లూర్, తోటపల్లి గ్రామాలలో సీసీ కెమెరాల ప్రారంబించిన

- బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి





**బెజ్జంకి, మే 15 (ప్రజావాణి):**సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ చేపట్టిన "సురక్షా నేత్ర" కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూర్, తోటపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. "ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం" అని పేర్కొంటూ, సీసీ కెమెరాల ద్వారా నేరాలను త్వరగా గుర్తించడం, నిందితులను సులభంగా పట్టుకోవడం సాధ్యమవుతుందని,నేరాల నివారణలో కూడా ఇవి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.గ్రామ ప్రజలు సీసీ కెమెరాల సంరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచిస్తూ, అవి యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తాయని హెచ్చరించారు.సురక్షా నేత్ర" కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, గ్రామాలను మరింత సురక్షితంగా మార్చేందుకు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలు, దాతలు, గ్రామ ప్రజలు, అలాగే వడ్లూర్, తోటపల్లి గ్రామ సర్పంచులకు బెజ్జంకి ఎస్సై ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి క్రిష్ణ,వడ్లూర్ గ్రామ సర్పంచ్ పులి రమేష్, తోటపల్లి గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి అశ్విని,ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- ఇల్లందకుంట మండల కేంద్రంలో లోని గ్రామపంచాయతీలో వైద్య పరీక్షలుసంతోషం హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు
- ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి ట్రస్ట్ ఫౌండర్
- ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ధారా సురేష్







**జమ్మికుంట మే 15 (ప్రజావాణి):**శుక్రవారం రోజున ఇల్లందకుంట గ్రామంలో గంగిశెట్టి మధురమమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజరాబాద్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరము గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించమని ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధారా సురేష్ ప్రారంభించి అనంతరము వైద్య పరీక్షలు చేసుకున్నారుఈ శిబిరంలో శ్రీనివాస విజన్ సెంటర్ హుజరాబాద్ మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ హనుమకొండ వారు పాల్గొని 196 మందికి ఉచితంగా బీపీ షుగర్ ఈసిజి కంటవైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులు కంటి చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు శ్రీనివాస తెలిపారు ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్స్ కు సిబ్బందికి మధురమ్మ ట్రస్టు వారు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారుఈ శిబిరంలో హాస్పిటల్స్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు కారోబార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సమస్యలు పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ ఏర్పాటు చేశాము..

- ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు.పరిస్కరిస్తున్నా..
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గ స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన "ప్రజా పరిష్కార వేదిక -- ప్రజా దర్బార్" కార్యక్రమం అధికారికంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు హాజరై తమ సమస్యలను శాసనసభ్యురాలికి వినిపించారు.ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, తాగునీరు,రహదారులు, విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించిన 21 మంది వినతిపత్రాలను సమర్పించారు. శాసనసభ్యురాలు ప్రజల వినతులను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రధాన బాధ్యత అని, ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వంశధార నుంచి సాగునీరు అందించే చర్యలు..

- మైనర్ ఇరిగేషన్ పనులు కోసము రెండు కొట్లు మంజూరు
- ఆ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజక వర్గంలోనీ వంశధార మరియు మైనర్ ఇరిగేషన్ పనులకు 2 కోట్లతో మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే గౌతు శిరీష శ్రీకారం చుట్టారు.వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడు గ్రామ సమీపంలో కాలువ మరమ్మత్తు పనులకు పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. వంశధార మరియు మైనర్ ఇరిగేషన్ పనులకు సుమారు రూ. 2: కోట్లు నిధులతో చేపట్టనున్న ఈ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా కాలువల మరమ్మత్తులు అత్యంత అవసరమని అన్నారు. వంశధార కాలువ ద్వారా పరిసర గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలువల పునరుద్ధరణ పనులను ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాలువ మరమ్మత్తు పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. సాగునీటి పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నీటి సంఘం నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరదలు, అటవీ, అగ్నిప్రమాదాల నియంత్రణపై టేబుల్ టాప్ ఎక్సర్సైజ్

- మే 18న బూర్గంపాడులో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ






**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 15):** జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన, సీఆర్పీఎఫ్ కమాండెంట్ రితికేష్ ఠాగూర్, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్‌తో పాటు డీఎఫ్ఓ, పోలీస్, రెవెన్యూ, ఎస్‌డీఆర్‌ఎఫ్, సాగునీటి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహాల్ మాట్లాడుతూ జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించబడిన నేపథ్యంలో వరదలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సహాయక చర్యలు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో అటవీ అగ్నిప్రమాదాల నివారణ, ప్రమాదాలు సంభవించిన సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో ఎలా స్పందించాలి, అగ్నిమాపక చర్యలను ఎలా చేపట్టాలనే అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 18న బూర్గంపాడు మండలంలో నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎన్‌డిఎంఏ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ఈనెల 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు నిర్వహించాలి...

- నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 15:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లాలో తేదీ 18.05.2026 నుండి 23.05.2026 వరకు యువజన వారోత్సవాలను నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. "యువజన వారోత్సవాలు" తేదీ 18.05.2026 నుండి 23.05.2026 వరకు వివిద కార్యక్రమాలు ఈ దిగువ తెలిపిన విధంగా నిర్వహించ బడును. 1వ రోజు మే 18 సోమవారం 2026) ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్ శారీరక అక్షరాస్యత మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భువనగిరి నుండి ఉదయం 6 గంటలకు పరుగు పందెం ప్రారంభమవుతుంది. క్రీడా కారులు , యువత మొదలగు వారు పాల్గొంటారు. 2వ రోజు మే 19 మంగళవారం 2026 వృత్తి , నైపుణ్యాభివృద్ధి దినోత్సవం , నైపుణ్యాలు భవిష్యత్తుకు సాధికారత కల్పించడం. భువనగిరిలో ఏటిసి ఉదయం 10 గంటలకు నిర్వహించ బడును విద్యార్థులు , యువత ఇతరులు పాల్గొంటారు. 3వ రోజు మే 20 బుధవారం 2026 యువ నాయకత్వ సదస్సు దర్శనీ కథతో నాయకత్వం వహించి భవిష్యత్తుకు స్ఫూర్తినివ్వడం ఎస్ డి టి సి , యాదగిరిగుట్ట నందు ఉదయం 10:30 గంటలకు క్విజ్ , పెయింటింగ్, కల్చర్ ప్రోగ్రామ్స్ ప్రారంభ మవుతాయి. ఇందులో యువత తదితరులు పాల్గొంటారు. 4వ రోజు మే 21 గురువారం 2026 క్రీడా దినోత్సవంలో పాల్గొనడం ఇవి భువనగిరి ఇండోర్ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు ఆటలు ప్రారంభ మవుతాయి. ఇందులో క్రీడా కారులు , యువత మొదలైన వాళ్లు పాల్గొంటారు. 5వ రోజు మే 22 శుక్రవారం 2026 స్వచ్ఛ తెలంగాణ కోసం యువతకు సేవ , మద్దతు అందించడం మండల స్థాయిలో సంబందిత ఎంపీడీవో ఆధ్వర్యంలో భువనగిరి ఖిల్లా వద్ద ఉదయం 7 గంటలకు ప్రారంభించ బడుతుంది. కావున క్రీడా కారులు , యువత , టూరిజం పోలీసు , మున్సిపల్ స్టాఫ్ , హెరిటేజ్ సభ్యులు పాల్గొంటారు. 6వ రోజు మే 23 శనివారం 2026 ఉద్యోగ సాధనం ప్రతిభను అవకాశాలతో కల్పుట వంటివి భువనగిరి కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఉదయం 11.00 గంటలకు ఉద్యోగ సాధన నియామక ఉత్తర్వులు,సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించడంజరుగు తున్నందున యువత , ఎస్ డి టి సి విద్యార్థులు , ఏటిసి/ఆర్ ఐ ఎస్ ఈ టి విద్యార్థులు తదితరులు పాల్గొననున్నారు. కావున పైన తెలిపిన యువజన వారోత్సవాలు ఈనెల 18 నుండి 23 వరకు నిర్వహించే వివిధ కార్య క్రమాలకు అధిక సంఖ్యలో క్రీడ ప్రతినిధులు , యువత పాల్గొన వలసిందిగా కోరుచున్నాము.

# మోడీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు..

- రెండు నాలుకల సర్కార్
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి మే 15( మన ప్రజావాణి)** మోడీ సారథ్యంలో ఉన్నది డబుల్ ఇంజన్సర్కార్ కాదు, రెండు నాలుకల సర్కార్. ఎన్నికలకు ముందు ఒకలా, ఎన్నికలు ముగిసిన తర్వాత మరోలా వ్యవహరిస్తారు.నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మరోమారు మోసం చేసింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి అతని అవకాశ వాద రాజకీయాలను మరోసారి బహిర్గతం చేశారు.పెట్రోల్, డీజిల్ ఆరు నెలల స్టాక్ ఉందని గొప్పలకు పోయి ఇప్పుడు మళ్లీ యుద్ధమే కారణమని చెప్పడం గమనార్హం.తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రకటించారు.ఇప్పుడు ఎలా పెంచారో,ఎందుకు పెంచారో ప్రజలకు సమాధానం చెప్పాలి.అలాగే పెట్రోల్ డీజిల్ ట్యాక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రజలపై భారం పడదని గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, సీతక్క ప్రగల్భాలు పలికారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ట్యాక్స్ లను భరించి పెరిగిన ధరలను ప్రభుత్వమే భరించాలి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలని మోదీ చెప్పినప్పుడే ప్రజలకు అనుమానం వచ్చింది. అధికారంలో ఉండి అడ్డగోలుగా ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తున్న ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై ప్రజలు మండిపడుతున్నారు. సమీప భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విశ్వసిస్తున్నాను.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షులు గా సురేష్

- జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా జవ్వాజి సురేష్ కు నియామక పత్రాలు అందజేత.





**ముస్తాబాద్ /ప్రజావాణి :** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులు గారి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జవ్వాజి సురేష్ గౌడ్‌కు మండల అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాజి సురేష్ గౌడ్ మాట్లాడుతూ... గీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో బాధ్యతలను నిర్వర్తిస్తూ గౌడ సంఘం అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.సంఘం నాయకులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పక చేయించుకోవాలి,.

- ఉప్పుసాక రెవిన్యూ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్,. ధారావత్. శ్రీనివాస్



**బూర్గంపహాడ్/మండల ప్రతినిది /శుక్రవారం/మే15 :** బూర్గంపాడు మండలం ఉప్పసాక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఉప్పుసాక రెవిన్యూ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ దారావత్.శ్రీనివాస్ అన్నారు. అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కనీసం 21 రోజులు పని చేయాలని లేని ఎడల జాబ్ కార్డు ఇన్ యాక్టివ్ అవుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ అన్నారు. అదేవిధంగా కొత్తగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి,యువకులు వారి తల్లిదండ్రుల యొక్క జాబ్ కార్డు లో పేరునమోదు చేసుకొని పనులకు రావాలని సూచించారు. రోజురోజుకి ఎండలు ముదురుతున్న తరుణంలో కూలీలు ఉదయం 6 గంటలకు పని ప్రదేశంలో ఉండాలని సూచించి, వడదెబ్బ తగలకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు, పినపాక నియోజకవర్గం ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, సేవలల్ సేన బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవత్.సీతారాం నాయక్, స్థానిక నాయకులు భూక్యా. దంజి, దారావత్ శంకర్,ఉపాధి హామీ మెట్లు,కూలీలు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు సైకిల్ పై వార్డు సందర్శించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్




**జమ్మికుంట మే 15 (ప్రజావాణి ):** జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డు శానిటేషన్ పరిశుద్ధ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో శానిటేషన్ పరిశుద్ధ పనులలో టీం వర్క్ పనులను పరిశీలించడం జరిగిందని తెలుపుతూ నిన్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అవసరమైతే తప్ప బైక్ కానీ వాహనం కానీ వాడాలని తెలుపడంతో అందుకు గాను సైకిల్ పై వార్డు సందర్శించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున స్వామి,స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్,సదానందం ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆళ్లపల్లి మండల నూతన ఎమ్మార్వో ఉమారాణికి సన్మానం



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం మే 15 :** ఆళ్లపల్లి మండలానికి నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన ఉమారాణి గారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి కొమరం హనుమంతు గారు, పార్టీ నాయకులు వజ్జా పగడయ్య, మలిపెద్ది లాజర్, పరమ ఇమ్మానేయులు, రేసు సూరిబాబు, కండె రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, కుంట సహదేవ్, గొగ్గెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమర రాజా లో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ తరగతులు.




**పూతలపట్టు మే 15 ప్రజావాణి:** పూతలపట్టు మండలంలోని అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నేషనల్ ప్రమోషన్ స్కీం (ఎన్ పి ఏ ఎస్) పథకం కింద ప్రభుత్వం ఆమోదించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమరరాజ నిర్వాహకులు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి పదవ తరగతి ఉత్తీర్ణత లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత లేక ఉత్తీర్ణత కానటువంటి అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయసు 16 సంవత్సరాలు పూర్తి కాబడి 30 సంవత్సరాలు మించకూడదని ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు 13,392 రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వం చేత ఆమోదించబడిన సర్టిఫికెట్ అందజేయబడుతుందని వెల్లడించారు. నైపుణ్యాలను పెంపొందించుకొని మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ మే 25వ తారీకు వరకు కలదని తెలిపారు. మరిన్ని వివరాలకు 9100477371 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళా సమాఖ్య డిమాండ్



**మేడిపల్లి మే 15( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో మహిళా సమాఖ్య కార్యదర్శి సిహెచ్ మాధవి ఆధ్వర్యంలో బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిహెచ్ మాధవి మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు.మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి,నిజాలు బయటపెట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.అనంతరం మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమే.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి,చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి.మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు" అని పేర్కొన్నారు. అదేవిధంగా,బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించి,సంఘటనపై పారదర్శక విచారణ జరపాలని మహిళా సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు జి రాజమ్మ,పద్మ,నాగమణి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మధురైలో పల్లి స్వామి జయశంకర్ నివాసాన్ని సందర్శించిన మద్దిశెట్టి



**హైదరాబాద్/మన ప్రజావాణి (మే 15):** ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి ఎన్.వై.సి జాతీయ కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ -- ఆంధ్రప్రదేశ్ -- ఒడిశా రాష్ట్రాల ఇన్‌ఛార్జీ మద్దిశెట్టి సామేలు తమిళనాడు రాష్ట్రంలోని మధురై జిల్లాలో పల్లి స్వామి జయశంకర్ ని ఆయన నివాసాన్ని వెళ్లి మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా తమిళనాడులో పార్టీ బలోపేతం, యువత భాగస్వామ్యం కావాలని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో జరిగే కార్యక్రమాలపై ముఖ్యంగా చర్చించడం జరిగింది. పల్లి స్వామి జయశంకర్ మద్దిశెట్టి సామేలును ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారని ఆయన తెలిపారు.

## కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి 50 గ్రాముల వెండి బహుకరణ

● మాజీ ఎం పి టి సి గంగుల భారతి వెంకటేశం






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 15:** పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి చందపల్లె మాజీ ఎంపీటీసీ గంగుల భారతి వెంకటేశం దంపతులు 50 గ్రాముల వెండిని భక్తిపూర్వకంగా బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దంపతులకు తీర్థప్రసాదం అందజేసి, పూలమాలలు, కండువాలతో సత్కరించి వేదమంత్రాల మధ్య ఆశీర్వదించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గందు రంగయ్య, భూతగడ్డ సంపత్, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మణ్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, మధునయ్య, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోలో శాస్త్రవేత్తగా బెజ్జంకి యువకుడి అరుదైన ఘనత




**బెజ్జంకి, మే 15 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన బొజ్జపల్లి శ్రీమాన్ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో శాస్త్రవేత్తగా ఎంపికై అరుదైన ఘనత సాధించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగయ్య కుమారుడైన శ్రీమాన్ చిన్ననాటి నుంచే విద్యలో ప్రతిభ కనబరిచి ఈ స్థాయికి చేరుకున్నారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి దేశ అత్యున్నత శాస్త్రీయ సంస్థ అయిన ఇస్రోలో అవకాశాన్ని దక్కించుకోవడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, మిత్రులు శ్రీమాన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంత యువతకు శ్రీమాన్ ఆదర్శంగా నిలిచారని, కృషి, పట్టుదల ఉంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.

## 17వ తేదీ నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం...

- కొద్ది రోజులు పెళ్లిళ్లకు సెలవ్.
- ఈ మాసంలో చేసే పుణ్య కార్యమాలు వేయి రెట్లు ఫలితాన్ని ఇస్తాయి.
- సత్యనారాయణ వ్రతాలు ఎక్కువగా చేస్తారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 15:** హిందూ ధర్మశాస్త్రం ప్రకారం కాలగణనలో అధిక మాసం అత్యంత విశిష్టమైనది. సాధారణంగా శుభకార్యాలకు ఈ మాసం నిషిద్ధమని మనందరికీ తెలుసు. అయితే , లౌకిక సుఖాల కంటే ఆధ్యాత్మిక పురోభివృద్ధికి , దైవచింతనకు ఈ మాసం ఒక వరం వంటిది. "అధికస్య అధికం ఫలం" అన్న నానుడి ప్రకారం.. ఈ మాసంలో చేసే చిన్న పుణ్యకార్యమైనా వేయి రెట్లు ఫలితాన్ని ఇస్తుంది. 2026 వ సంవత్సరంలో మే 17వ తేదీ నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం కానుంది. ఈ అధిక జ్యేష్ఠ మాసంలో ఏం చేయవచ్చు...ఏం చేయ కూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

అసలు అధిక మాసం అంటే ఏమిటి...?

సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశించడాన్ని 'సంక్రాంతి' అంటారు. ఏ మాసంలో అయితే సూర్య సంక్రమణం జరగదో , ఆ మాసాన్ని అధిక మాసం అంటారు. శాస్త్రీయంగా చూస్తే , సౌరమానానికి (365 రోజులు) , చాంద్రమానానికి (354 రోజులు) మధ్య ఉండే 11 రోజుల తేడాను సరి చేయడానికి ప్రతి 33 నెలలకు ఒకసారి ఒక నెలను అదనంగా చేరుస్తారు. ఇదే అధిక మాసం. పురుషోత్తమ మాసం వెనుక ఉన్న పర మార్థం పురాణాల ప్రకారం , ఈ మాసానికి అధిపతి లేకపోవడంతో దీనిని అందరూ నిరసించేవారట. అప్పుడు శ్రీ మహావిష్ణువు కరుణించి , ఈ మాసానికి తన పేరైన 'పురుషోత్తమ' నామాన్ని ఇచ్చి , దీనికి అధిపతిగా మారారు. అందుకే ఈ నెలలో విష్ణుమూర్తి ఆరాధన అనంతమైన ఫలితాలనిస్తుంది. ఈ అధిక మాసంలో పురుషోత్తముడైన శ్రీ మహావిష్ణువును విరాజ మానంగా ఆరాధిస్తారు. సత్య నారాయణ వ్రతాలు విరివిగా చేస్తారు.

ఆలయంలో ఏమి చేయాలి..? ఏమి చేయకూడదు...?

అధిక మాసంలో వివాహాలు, గృహప్రవేశాలు , ఉప నయనాలు వంటి లౌకిక శుభకార్యాలు చేయకూడదు. కానీ , అంతకంటే గొప్పవైన పనులు తప్పనిసరిగా చేయాలని శాస్త్రం చెబుతోంది. ఈ మాసంలో ఇష్టదైవం నామస్మరణ , గాయత్రీ మంత్రం జపం , నరసింహ కవచం వంటివి పఠించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది. అంతే కాదు , ఈ మాసంలో పండ్లను , పిండి వంటలను , స్వయంపాకాన్ని దానం చేయడం వలన సుఖ శాంతులు లభిస్తాయి. ముఖ్యంగా ద్వాదశి , పౌర్ణమి , అమావాస్య తిథుల్లో ఈ దానాలు చేయాలి. పితృ దేవతల సద్గతి కోసం ఈ మాసమంతా సంధ్యా సమయంలో దీపం వెలిగించాలి. ఇలా చేయడం వలన పితృ దేవతలు సంతోషించి కుటుంబానికి , వంశాభివృద్ధికి సహకరిస్తారు. ఇక ఈ మాసంలో సత్య నారాయణ స్వామి వ్రతాలు , నవగ్రహ హోమాలు , శాంతి పూజలు నిర్వహిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే అధిక మాసం అంట విరామం అని అర్థం కాదు. భక్తికి ఇచ్చే అదనపు సమయం. బాహ్యమైన వేడుకలకు దూరంగా ఉంటూ..అంత రంగంలో దైవాన్ని నింపు కోవడానికి ఇది ఓ మంచి అవకాశం. 2026 మే 17 నుంచి ప్రారంభమయ్యే ఈ పురుషోత్తమ మాసంలో పుణ్య కార్యాలను చేద్దాం. ఆ స్వామివారి అనుగ్రహాన్ని పొందుదాం.

## పలాస నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నా..

- ముత్యాలమ్మ కోనేరు ( నెహ్రూ పార్క్ అబివృద్ధి కోసము కట్టుబడి ఉన్నాను...
- పార్క్ లోని జిమ్ పరికరాలు,
- మొక్కలు నాటిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలోనీ పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ ముత్యాలమ్మ కోనేరు అంటే నెహ్రూ పార్క్ అబివృద్ధికు కట్టుబడి ఉన్నాను అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.. శుక్రవారం సాయంకాలము ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ లో కొత్తగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు తో పాటు మొక్కలను ఎమ్మెల్యే గౌతు శిరీష నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కోసము నిత్యము కృషి చేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల నడి బొడ్డున ఉన్న ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. కోనేరుకు ఆక్రమణలు జరగకుండా తూర్పు లో ఉన్న పార్క్ స్థలానికి చుట్టూ గోడ లేదా కంచె నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే కు వర్కర్స్ క్లబ్ సభ్యులు కోరారు..సాధ్య సాద్యలు పరిశీన చేసి గోడ నిర్మాణము చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.ఈ కార్యక్రమము లో ఏపీటీపిసి మాజీ ఛైర్మన్ వజ్జ బాబురావు, మున్సిపాలిటీ కమీషనర్ శ్రీనివాస్, ఇంజినీర్ కిరణ్ కుమార్, తెలుగు దేశము పార్టీ సీనియర్ నేత లొడగల కామేశ్వరర రావు , పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు,

## ఎట్టకేలకు ప్రారంభమైన మెయిన్ రోడ్ విస్తరణ పనులు

● 80 ఫీట్ల విస్తరణకే మద్దతు తెలుపుతున్న ప్రజలు, ప్రజాసంఘాలు






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 15:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో పట్టణ ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి. జిల్లా కేంద్రానికి గుండెకాయలాంటి మెయిన్ రోడ్‌ను విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు పట్టణ సుందరీకరణ కు దోహదపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.అయితే రోడ్డు విస్తరణ విషయంలో అధికారులు ఒకసారి 80 ఫీట్లు, మరోసారి 66 ఫీట్లు అని పేర్కొనడంతో ప్రజల్లో అయోమయం నెలకొంది. రహదారిని పూర్తిస్థాయిలో 80 ఫీట్ల మేర విస్తరించాలని ప్రజలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రజల పక్షాన నిలిచి రోడ్డు విస్తరణ చేపట్టి పట్టణాన్ని సుందరీకరించిన విధంగానే, పెద్దపల్లి మెయిన్ రోడ్‌ను కూడా విస్తరించాలని కోరుతున్నారు. ముఖ్యంగా పండుగలు, ఉత్సవాల సమయంలో భారీగా జనసంచారం ఉండటంతో విశాలమైన రహదారి అవసరమని అభిప్రాయపడుతున్నారు.రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపోయే చిరు వ్యాపారులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా అధికారులు వెంటనే విస్తరణ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయమై పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, కొంతమంది వ్యాపారులు 50 ఫీట్ల విస్తరణకే పరిమితం చేయాలని కోరుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ గూడూరు ఉపేందర్, టెక్నికల్ అసిస్టెంట్ గూగులోత్ సురేష్..



**తిరుమలయపాలెం,ప్రజావాణి న్యూస్..** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ టెక్నికల్ అసిస్టెంట్ గూగులోత్ సురేష్ తో కలిసి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న మట్టి పనులు, చెరువు పరిసరాల అభివృద్ధి తదితర పనులను వారు ప్రత్యక్షంగా సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రతి అర్హుడైన కూలీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని అధికారులకు సూచించారు.పనిస్థలంలో కార్మికులతో మాట్లాడిన ఆయన, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే కార్మికులకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ గుగులోత్ సురేష్ పనులను పరిశీలించి సాంకేతిక వివరాలను తెలియజేశారు. పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి చేపడుతున్న ప్రతి పనిలో ప్రజల సహకారం అవసరమని, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు వ్యవసాయానికి కూడా ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ ఆఫీసర్ వీరబోయిన వెంకన్న,గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

● సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్.



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, మే 15:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఆరోపణల నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలపై వెంటనే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బండి సాయి భగీరథను అరెస్ట్ చేయాలని సిపిఎం మండల కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వసపంగు వీరన్న మాట్లాడుతూ, రాజకీయ అండదండలతో మైనర్ బాలికను పలుమార్లు లైంగికంగా వేధింపులకు గురి చేశాడనే ఆరోపణలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైనప్పటికీ ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం, పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. చట్టం ముందు అందరూ సమానమే అయితే ఈ కేసులో ఆలస్యం ఎందుకని ప్రశ్నించారు.మైనర్ బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, కేసును వేగంగా విచారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేందర్, మండల రైతు సంఘం అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నెర్సుల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా నాయకులు బచ్చోడు, శాఖ కార్యదర్శి గుండమల్ల ఉపేందర్, సుబ్లేడు గ్రామ శాఖ కార్యదర్శి, వార్డ్ మెంబర్ పోలె పొంగు ముత్తయ్య, మండల సిపిఎం పార్టీ నాయకులు కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సామాన్యులపై భారం పడకుండా చూడాలి

**● ఎన్‌హెచ్ఆర్సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్**

**చెన్నారావుపేట మే 15(ప్రజావాణి):** అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెరుగుదల, మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నెపంతో దేశవ్యాప్తంగా లీటరు పెట్రోల్, డీజిల్‌పై 3 రూపాయలకు పైగా ధరలను పెంచడం శోచనీయమని జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్ఆర్సి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు.?కేంద్ర ప్రభుత్వం పెంచిన ఈ ధరల ప్రభావం హైదరాబాద్‌తో సహా అన్ని ప్రధాన నగరాలు, గ్రామీణ ప్రాంతాలలోని పెట్రోల్ బంకులపై తీవ్రంగా పడనుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర ధరలతో సతమతమవుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఈ అదనపు వడ్డన కోలుకోలేని దెబ్బ తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, పెంచిన ఇంధన ధరలను తగ్గించి సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఈ భారం పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్సి చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, నెక్కొండ మండల అధ్యక్షులు కారు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ఇతరులకు రక్ష

**● అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు**
**● జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్**





**మందమర్రి, (మన ప్రజావాణి) మే 15:** రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. చంద్రయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి, నోడల్ అధికారి దుర్గం క్రాంతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందించే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బహీన వర్గాల పై అధిక ధరలు మోత?

**■ గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్ధిక మంటలు రేపారు..**
**■ పెట్రోలు, డీజల్ ధరకు రెక్కలు వచ్చాయి.. భరించక తప్పదు అంటున్న సర్కారు.**
**■ మండి పడుతున్నా బడుగు బహీన వర్గాలు..**

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ఓడ ఎక్కిన వరకు మీరే మాకు దిక్కు అని చెప్పినా పలుకులు ఓట్లు వేసి అధికార పీఠము ఎక్కిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది పాలకులు తీరు అని సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తమకు అధికారము ఇస్తే అందరికీ అన్ని విధాలుగా మేలు చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు అధికారము లోకి వచ్చాక.. మాట మార్చారని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. ముక్యంగా యుద్ధము పేరుతో గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్ధిక మంటలు రేపారు.. అంతే కాకుండా గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం లో కూడా వైఫల్యం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేసి బడుగు బహీన వర్గాలు పై మోయలేని భారము మోపారు.. దీంతో నిత్యవసర సరుకులు ధరలు కూడా భారీగా పెరిగాయని వినియోగదారులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.పలుకులు బడుగు బహీన వర్గాలు కు న్యాయం చేయాలని కోరుతున్నాము..







# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు, బి కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి)



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం మే 15 2026 :** చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ గ్రామ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులతో కలిసి ఉపాధి హామీ పనులను సందర్శించారు.చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను చేస్తున్న చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా 35 రోజులు పని దినాలను పూర్తి చేయాలని,లేనియెడల వారి జాబ్ కార్డు తొలగించబడుతుందని తెలిపారు.100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచారని,రోజువారి కూలిని 307 రూపాయలకు పెంచారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పంట అవశేషాల నిర్వహణపై అవగాహన

**ప్రజావాణి శాయంపేట :** మండలం హుస్సేన్ పల్లి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని పంట అవశేషాల నిర్వహణ, నేల సార సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా ముఖ్య వ్యక్తులుగా పాల్గొన్న ప్రొఫెసర్ డా. బి. విద్యాధర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటల కోతల అనంతరం రైతులు పంట అవశేషాలను తగులబెట్టకుండా వాటిని నేలలో కలిపి భూమి సారాన్ని పెంచుకోవాలని సూచించారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కార్బన్ తగ్గిపోవడం, సూక్ష్మజీవుల నష్టం, పోషకాల హ్రాసం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నత్రజని, భాస్వరం, పొటాష్, గంధకం వంటి ముఖ్య పోషకాలు నష్టపోతాయని వివరించారు.పంట అవశేషాలను త్వరగా కుళ్లించేందుకు ఎస్ ఎస్ పి యూరియా పద్ధతి, పూసా డీకంపోజర్, ఎన్ సి ఓ ఎఫ్ వేస్ట్ డీకంపోజర్ మరియు ట్రైకోడెర్మా వంటి జీవ డీకంపోజర్ల వినియోగంపై రైతులకు ప్రాయోగిక సూచనలు అందించారు. సిద్ధార్థ్ నాయక్, మాట్లాడుతూ రైతులు పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ఏఈఓ జ్యోత్స్న రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సాంకేతిక సహాయంపై వివరించారు.ప్రజ్వల్ ఎన్‌జీఓ ఫీల్డ్ ఆఫీసర్ భానుమతి గ్రామస్థాయిలో రైతులకు నిరంతర మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ సుధాకర్ రావు మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలను ఆచరణలో పెట్టి గ్రామాన్ని ఆదర్శ వ్యవసాయ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు నవ్య, శైలు ఉత్సాహంగా పాల్గొని పంట అవశేషాల నిర్వహణపై తమ సందేహాలను పంట అవశేషాలు తగులబెట్టకండి అని పేర్కొన్నారు



# అమీనాబాద్ మోడల్ కాలేజీలో ఇంటర్‌లో ప్రవేశాలు



**చెన్నారావుపేట మే 15 ప్రజావాణి** మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ జూనియర్ కాలేజీలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ చిట్ల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు MPC, BiPC, CEC గ్రూపులతో పాటు ఈ ఏడాది ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ACE అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) కోర్సులో చేరవచ్చని, ప్రతి గ్రూపునకు 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టారని, ఆ వివరాల కోసం విద్యార్థులు నేరుగా కళాశాలను సంప్రదించాలని సూచించారు.అర్హులైన విద్యార్థులు ఎలాంటి రుసుము లేకుండా https://tgms.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా మొబైల్ ఫోన్లలోనే ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, అధునాతన సైన్స్ ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో కూడిన ఈ సువర్ణావకాశాన్ని విద్యార్థులు గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# కౌలు భూమి గొడవలో తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కుమారుడు నిందితుడిపై హత్య కేసు నమోదు?

**■ కేసువివరాలుఆసుపత్రికితరలించారుఆసుపత్రికి చేరుకోగా అప్పటికే సంపత్ మృతి చెందినట్లు వైద్యులు**
**■ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు**

**జమ్మికుంట మే 15( ప్రజావాణి):** ఇల్లందకుంట మండల పరిధిలోని చిన్నకొమటిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్థుడైన చిట్ల శ్రీధర్ (38) అన్న అయిన చిట్ల శ్రీనివాస్ (నిందితుడు) లు ఈరోజు (15-05-2026) ఉదయం సుమారు 09:00 గంటల సమయంలో వ్యవసాయ భూమి కౌలు విషయంలో గొడవ పెట్టుకున్నారు ఈ క్రమంలో శ్రీనివాస్ బూతులు తిడుతూ శ్రీధర్‌ను రోకలి బండతో కొట్టడానికి ప్రయత్నించాడు.శ్రీధర్ పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పిఆ సమయంలో అక్కడే ఉన్న వారి తండ్రి చిట్ల సంపత్ (60) జోక్యం చేసుకుని పెద్ద కుమారుడైన శ్రీనివాస్‌ను ఎందుకు గొడవ పడుతున్నావని నిలదీశాడుదీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన శ్రీనివాస్,తండ్రిని అసభ్య పదజాలంతో దూషిస్తూ చేతిలో ఉన్న రోకలిబండతో సంపత్ తలపై బలంగా కొట్టడంతో సంపత్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే పడిపోయాడు. వెంటనే క్షతగాత్రుడిని తమ్ముడు శ్రీధర్ చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని శ్రీరామ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని పినాకిని ఆసుపత్రికితరలించారుఆసుపత్రికి చేరుకోగా అప్పటికే సంపత్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారునిందితుంది పై ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



# ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించిన తొడతర పాఠశాల ఉపాధ్యాయులు.

**తవణంపల్లి మే 15 ప్రజావాణి:** తవణంపల్లి మండలంలోని తొడతర పాఠశాల ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొడతర ప్రాథమిక పాఠశాలకు సంబంధించి గ్రామాల పరిధిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# కల్వచర్ల లో కార్డెన్ సర్చ్

**● అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**● మంథని సిఐ రాజు**

**మంథని నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:** గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే ప్రజలు 100కు డయల్ చేయాలని మంథని సిఐ రాజు ప్రజలకు సూచించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గ్రామంలోని ఇళ్లను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 67 ద్విచక్ర వాహనాల ను స్వాధీనం చేసుకున్నారు.08 నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల బారిన పడితే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని, ప్రతి ఇంటికి కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు.



గంజాయి, వ్యసనాలు

గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. భూ కబ్జాలకు పాల్పడినా, అమాయకులను మోసం చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఐకమత్యంతో, శాంతియుతంగా ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సీఐ పేర్కొన్నారు. నేర రహిత సమాజం కోసం ప్రజలను అప్రమత్తం చేయడమే ఈ కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ తాడవేని శ్రీనివాస్, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బావిలో పడి మృతురాలు మృతి



**రేగొండ, మే 15 (ప్రజావాణి ):-** జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన బండి ఓదమ్మ ఎ/శీ రాజా మొగిలి 67 సంవత్సరాలుపోలీసుల వివరాల ప్రకారం మృతురాలికి గత ఎనిమిది నెలల నుండి అనారోగ్య సమస్యలతో,కడుపునొప్పితో బాధపడుతూ ఉండేది తేదీ రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో అందరూ భోజనం చేసి పడుకున్న తర్వాత తేదీ 15 5 2025 రోజున ఉదయం మూడున్నర మృతురాలు కోడలు ఇంట్లో చూసేసరికి మృతురాలు కనబడబోయే సరికి మృతురాలు కోడలు కొడుకు బంధువులు చుట్టుపక్కల వెతకగా రేపాక గ్రామ శివారులోని పైడిపల్లి ఓదెలు వ్యవసాయ బావిలో పడి చనిపోయి ఉన్నది మృతురాలు కడుపునొప్పి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది బావిలో పడి ఉదయం ఐదున్నర గంటల సమయంలో చనిపోయినది మృతురాలు మరణం పై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదుదారుడు మృతురాలి కొడుకు బండి సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి సుధాకర్ తెలిపినారు

# పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలి.

● సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారంగా మారాయని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీని వల్ల కార్మికులు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను నిరంతరం పెంచడం పూర్తిగా ప్రజావ్యతిరేక విధానమని ఆయన విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నులు విధించడం ద్వారా ప్రజలపై అనవసర భారం మోపుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, ఇంధనంపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేయాలని లేదా తగ్గించాలని, ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.

# ఘనంగా జిల్లా గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

**రాయికల్; మే 15 (ప్రజావాణి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్ అధ్యక్షతన శుక్రవారం గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి-శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి కె. రాము, స్థానిక కౌన్సిలర్ మమత, ఎంఈవో చంద్రకళ హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ -- విద్యార్థులు,యువత, ప్రజలు పుస్తకాల పఠనంపై దృష్టి సారిస్తే చదువుతో వచ్చిన జ్ఞానం జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని తెలిపారు. మొబైల్ ఫోన్‌లను పక్కనపెట్టి పుస్తకాలను అలవాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, క్రమబద్ధమైన అధ్యయనం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులు,యువత కోసం అందిస్తున్న గ్రంథాలయ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు ఎందరినో ఐఎఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి అధికారులను



తయారు చేశాయని వారు గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికి మార్గదర్శి గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు మాత్రమే కాదు, అవి జ్ఞాన సంపదకు నిలయాలు.విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందిస్తాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మార్గదర్శకంగా నిలుస్తాయి సమాజంలో అవగాహన, విజ్ఞానం పెంచుతాయి వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి దోహదం చేస్తాయి సృజనాత్మకత, ఆలోచనా శక్తిని అభివృద్ధి చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ముందు పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులను సత్కరించడం జరిగింది. రికగ్నైజ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మన్,డిఈఓ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్,ఎంఈవో ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా స్వామి యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు భైరం హరికిరణ్, ఎస్.ఎస్.టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ప్రసాద్ రావు, రాజేష్, రాష్ట్ర బాధ్యులు బోనగిరి దేవయ్య, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన జిల్లా అధికారులు



**మంత్రి నియోజక వర్గం, మే 15, ప్రజావాణి:** మంథని మండలం గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అధికారులు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మల్లేష్ మాట్లాడుతూ కూలీలు అధిక సంఖ్యలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారంగుల సుధాకర్, ఏపీ డి సత్యనారాయణ, ఏపీవో సదానందం, టి ఏ సత్యం, కార్యదర్శి స్రవంతి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# జీతాల పెంచుతామంటూ కార్మికుల నుంచి వసూళ్లు
# ఒక్కోరి నుంచి రూ.70 నుంచి రూ.80వేల వరకు సేకరణ

- వివరాలు వెల్లడిస్తున్న మునిసిపల్ కార్మికులు
- మునిసిపల్‌లో పవర్ బ్రోకర్
- జమ్మికుంట మునిసిపాలిటీలో వేతనదందా
- జీతాల పెంచుతామంటూ కార్మికుల నుంచి వసూళ్లు
- ఒక్కోరి నుంచి రూ.70 నుంచి రూ.80వేల వరకు సేకరణ
- ఔట్‌సోర్సింగ్ అధికారి సదానందం
- పైవెల్లువెత్తుతున్న ఆరోపణలు డబ్బు ఇచ్చిన వారికే వేతనాల పెంపు అంటూ ప్రచారం
- బాగోతం బయటపెట్టిన వార్డు కౌన్సిలర్‌అయినా మౌనంగానే అధికారులు
- ఎవరికైనా చెప్పుకోనాకేం కాదు అంటూ నిందితుడి బరితెగింపు







**జమ్మికుంట మే 15 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపాలిటీలో పాలన పట్టాలు తప్పడమే కాదుఅవినీతికి అడ్డాగా మారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయినిత్యం ప్రజలకు సేవ చేయాల్సిన మున్సిపల్ కార్యాలయం ఇప్పుడు ఉద్యోగుల రక్తాన్ని పిండే వసూళ్ల కేంద్రం'గా మారిందని బాధితులు గొల్లుమంటున్నారు వేతనాల పెంపు పేరిట సాగుతున్న ఈ చీకటి దందా ఇప్పుడు స్థానికంగా పెను సంచలనం రేపుతోంది. మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సదానందం ఇప్పుడుజమ్మికుంటమున్సిపాలిటీకిఅనధికార బాస్'గా చెలామణి అవుతున్నారనే చర్చ నడుస్తోంది అధికారులతో తనకున్న సన్నిహిత సంబంధాలను సాకుగా చూపి తోటి ఉద్యోగుల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి డబ్బులిస్తేనే జీతాలు పెరుగుతాయిలేదంటే మీ ఫైలు కదలదు అంటూ బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారంవివరాలు వెల్లడిస్తున్న మునిసిపల్ కార్మికులు డ్రైవర్ల నుంచి రూ. 80వేల చొప్పున వసూళ్లుమున్సిపాలిటీలో పనిచేస్తున్న వాహన చోదకులే (డ్రైవర్లు) ఈ దందాకు ప్రధాన బాధితులుగా మారారు. ఎనిమిది మంది డ్రైవర్ల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 80 వేల చొప్పున, మరో ఇద్దరి నుంచి రూ. 50 వేల చొప్పునఇలా సుమారు రూ. 7.40 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటేసీనియార్టీ ప్రకారం ముందుగా అర్హత ఉన్న వారిని పక్కనపెట్టి, ఎవరైతే భారీగా ముడుపులు చెల్లించారో వారికే వేతనాల పెంపు వర్తింపజేసినట్లు తెలుస్తోందిఈ అక్రమ వసూళ్ల వ్యవహారంపై 7వ వార్డు కౌన్సిలర్ ఆరా తీయడంతో అసలు గుట్టు రట్టయింది బాధితులు తమ ఆవేదనను వెళ్లగక్కడంతో ఈ దందా తీరు వెలుగులోకి వచ్చింది డబ్బులు ఇవ్వకపోతే జీతాల పెంపు ఉండదని మాపై ఒత్తిడి తెచ్చారుఅని ఉద్యోగులు వాపోతున్నారు ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పాలకవర్గం మాత్రం మౌన ప్రేక్షకుల్లా మిగిలిపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడి వెనుక ఏరాజకీయశక్తి ఉందోనని ప్రజలుచర్చించుకుంటున్నారు విచారణ ఎప్పుడుఎవరికైనా చెప్పుకోండి నాకేమీ కాదు అన్నట్లుగా సదానందం వ్యవహరిస్తున్నాడంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేతనాల పెంపులో జరిగిన ఈ అవకతవకలపై, లక్షల రూపాయల లావాదేవీలపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని బాధితులు కోరుతున్నారు. సమగ్ర విచారణ జరిపి, ఈ 'పవర్ బ్రోకర్' ఆగడాలకు చరమగీతం పాడాలని జమ్మికుంట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వరుకోలులో అగ్నిప్రమాదం

● 400 గడ్డి కట్టలు, వరి ధాన్యం దగ్ధం.. రైతులకు భారీ నష్టం



**బెజ్జంకి-కోహెడ, మే 15 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వరుకోలు గ్రామంలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మామిడి మహేందర్ గౌడ్‌కు చెందిన సుమారు 400 గడ్డి కట్టలు, మామిడి లింగయ్యకు చెందిన వరి ధాన్యం పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు, పొలంలో ఎండు గడ్డి కాల్చే సమయంలో మంటలు ఒక్కసారిగా అదుపుతప్పి సమీప ప్రాంతాలకు వేగంగా వ్యాపించాయి. దీంతో గడ్డి కట్టలు, వరి ధాన్యం మంటల్లో కాలిపోయి రైతులకు భారీ నష్టం వాటిల్లింది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే పెద్ద ఎత్తున నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని ఊయలసేవ



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 15 (ప్రజావాణి)** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.05.2026 ) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# పశువుల అక్రమ రవాణాపై పోలీసుల గట్టి నిఘ

**రేగొండ మే 15( ప్రజావాణి):-** రేగొండలోని ప్రభుత్వ ఆస్పటల్ ముందు రేగొండ పోలీసులు వారు ఏర్పాటు చేసిన చెక్పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి సంపత్ రావు మరియు సిఐ కరుణాకర్ రావు ఈ సందర్భంగా పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై గట్టి చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించారు చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది మరియు పశు వైద్య సిబ్బంది కూడా కలరు పశువులను రవాణా చేయదలుచుకున్న వారు కచ్చితంగా సరియైన పత్రాలు కలిగి ఉండాలి లేనియెడల కేసులు నమోదు చేసి పశువులను గోశాలకు పంపించడం జరుగుతుంది అలాగే వివిధ సంఘాల వ్యక్తులమని స్వతహాగా వాహనాలను ఆపడం తనిఖీలు చేయడం వంటి చేయరాదు ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు చేరవేసిన యెడల పోలీసు వారు తనకి చేస్తారు చట్టాన్ని చేతిలోకి తీసుకొని వాహనాలను ఆపడం తనిఖీ చేయడం చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై కూడా చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుంది అని తెలియజేశారు





# పందిళ్ళపల్లి పెద్ద చెరువుకు సరిహద్దులు పెడతారట..!

- పెద్ద చెరువులో 75 ఎకరాలు భూమి మాదే..?
- ఊరకుంట మరో 75 ఎకరాలు తో సంఘంగా చలామణి అవుతారట...?
- మత్స్యకారులకు చుక్కలు చూపిస్తున్న "కొందరు"
- గత కొన్నేళ్లుగా ఇదే నరకయాతన అంటున్న మత్స్యకారులు
- బైలా ప్రకారం హక్కుల కోసం నిలదీస్తే... సరిహద్దులు నిర్ణయిస్తారా...?
- ఇంతకీ...!జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు స్పందిస్తారా...?
- మరో సర్వసభ్య సమావేశానికి రంగం సిద్ధం
- రసవత్తరంగా మారిన పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిణామాలు
- మన ప్రజావాణి సమగ్ర కథనం..5



ఇంతకీ.. మత్స్యకార సంఘాలను బలోపేతం చేస్తారా..? వదిలేస్తారా..!

మళ్లీ కాంట్రాక్టర్ రాయభేరాలు...?





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** అదో మత్స్య పారిశ్రామిక సంఘం గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డులలో రిజిస్టర్ కాబడి కార్యకలాపాలు కొనసాగిస్తున్న మత్స్య పారిశ్రామిక సంఘం సుమారు 20 25 సంవత్సరాలు కాంట్రాక్టర్ల చేతిలో ప్రత్యక్షంగా పరోక్షంగా బందీగా మారి మత్స్యకారులకు అందాల్సిన నగదు చేపలు దక్కకపోగా సంఘంలో తీవ్ర విభేదాలు సృష్టించిన నేపథ్యం. ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం రిజిస్టర్ నెంబర్ 48 ప్రకారం పందిళ్ళపల్లి బొప్పారం అనంతసాగర్ గాంధీనగర్ కాలనీ గ్రామాలలోని మత్స్యకారులు ఉమ్మడి రాష్ట్రంలో 148 మందితో ఇటీవల కొన్ని సంవత్సరాల క్రితం వరకు కార్యకలాపాలు కొనసాగించారు. ఉమ్మడి రాష్ట్రం కాస్త తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరానికి ఒక సభ్యులు చొప్పున జీవోలు సవరించి ముదిరాజ్ బెస్త సామాజిక వర్గాలకు చెందిన వారికి తెలంగాణ వ్యాప్తంగా ఆయా సంఘాలలో నూతన సభ్యత్వాలు కల్పించారు. ఈ నేపథ్యంలో పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ లో కొందరు వృద్ధాప్యంతో ఇతర కారణాలతో మరణించడంతో గత సంవత్సరం అందిన దరఖాస్తులు ఫిర్యాదుల మేరకు రాష్ట్ర కమిషనర్ మరియు జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ఈ సంఘంలో 50 మంది ముదిరాజ్ సామాజిక వర్గాలకు చెందిన వారసులకు పరీక్షలు నిర్వహించి నిబంధనల మేరకు నూతన సభ్యత్వాలు కల్పించారు. ఈ క్రమంలో మత్స్యకారుల అవసరాలను ఒడిచిపట్టిన మాజీ అధ్యక్షులు సుమారు మూడు లక్షల అరవై వేల రూపాయలు మత్స్యకారుల నుండి వసూలు చేసి దుర్వినియోగం చేసినట్లు అందిన ఫిర్యాదులు మేరకు విచారణ చేసిన జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్ జనరల్ బాడీ సమావేశం బహిరంగ విచారణలో తేలింది . ఈ మేరకు జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు రాష్ట్ర కమిషనర్ కు నివేదిక సమర్పించి న నేపథ్యంలో రికవరికి ఆదేశిస్తూ పదవి నుండి తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రకరకాల పరిణామాల నేపథ్యంలో నేటికీ రికవరీ ఆదేశాలు అమలు జరగకపోవడం పట్ల మత్స్యకారులు ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్న నేపథ్యం. ఇది ఇలా ఉండగా కొందరు మత్స్యకారులు కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్లుగా మారి పెద్ద చెరువుతోపాటు కుంటలను లీజుకు తీసుకొని మత్స్యకారులపై పెత్తనం చెలాయిస్తూ ఉన్నారని మత్స్యకారులు ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు. చేపల వేట సమయంలో కనీసం చెరువు వద్దకు వెళ్లిన ఆయా గ్రామాల ప్రజలకు చేపలను కూడా పంపిణీ చేయకుండా వ్యాపార ఆకాంక్షతో ఇతర రాష్ట్రాలకు తరలించి దండిగా సంపాదించినట్లుఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలు క్రితం రికవరీ కాంట్రాక్టర్ వ్యవహారంపై పలు పంచాయతీలు నిర్వహించి ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. ఆ తరువాత మే నెల చివరి కల్లా చేపలను వేట కొనసాగించి వచ్చే జూన్ నాటికి ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లలను పెద్ద చెరువు కుంటలలో వదులుకొని ఉపాధి పొందేందుకు గత రెండు నెలల క్రితం మత్స్యకారులు ఉన్న 123 మంది సభ్యులకుగాను 90 మంది తీర్మానం చేసి ఆ తీర్మానం కాపీని జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులకు పాలకవర్గం తరపున అధ్యక్ష కార్యదర్శులు అందించారు. మత్స్యకారులు చేసిన తీర్మానంలో ప్రధానంగా రికవరీ అంశాన్ని కూడా ప్రస్తావించి దరఖాస్తు అందించినట్లు తెలిసింది. నాటి ప్రైవేటు ఒప్పందాలను తుంగలో తొక్కి మళ్లీ కాంట్రాక్టు పొందేందుకు కొందరు మత్స్యకారులు తీవ్రంగా శ్రమించి ఇటీవల అగ్రిమెంట్లు నగదుతో మత్స్యకారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించగా మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సంచలన సమగ్ర కథనాలు అందించిన నేపథ్యంలో మత్స్యకారులు కాంట్రాక్టు వ్యవస్థకు వ్యతిరేకంగా గలమెత్తి వ్యతిరేకించారు దీంతో చేసేదేమీ లేక కొందరు వెనుతిరిగినట్లు సమాచారం అందింది. కాగా పందిళ్ళపల్లి వ్యవహారంలో మత్స్య సొసైటీలో జరుగుతున్న పరిణామాలపై కొందరు సభ్యులు మత్స్యశాఖ సహాయ సంచాలకులతో చర్చించినట్లు సమాచారం అందింది. కాగా కొందరు మత్స్యకారుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో కొందరు మత్స్యకారులు పందిళ్ళపల్లి పెద్ద చెరువులోని భూమిని సరిహద్దులు నిర్ణయించి సుమారు 75 ఎకరాలు మాకు చెందుతుందని ప్రత్యేక సొసైటీగా రిజిస్టర్ చేపించుకుంటాం అంటూ మత్స్యకారులను అయోమయానికి గురిచేస్తున్నట్లు తెలిసింది. పైగా అనంతసాగర్ గ్రామంలోని ఊరకుంట మరో కుంట కూడా తమ పరిధిలోకి వచ్చింది అంటూ దుష్ప్రచారం చేస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై గత సంవత్సరం నుండి అందిన రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేందుకు జిల్లా మత్స్యశాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఈ వ్యవహారంలో ఓ ద్వితీయ శ్రేణి నేత రంగంలోకి దిగి మత్స్యశాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథంలో మంగళవారం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు జిల్లా మత్స్యశాఖ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. ఆ మేరకు మెజార్టీ తీర్మానం ప్రకారం చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ నిబంధన ప్రకారం బైలాను పరిగణలోకి తీసుకొని మత్స్యకారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా మత్స్యకారులు సామాజిక కార్యకర్తలు ప్రజాసంఘాల బాధ్యులు కోరుతున్నారు.

# బుమ్రా సారథ్యంలో అరుదైన మైలురాయి!



ఐపీఎల్ 2026 సీజన్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఒక విలక్షణమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గురువారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాస్ వేయడానికి రావడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేడు. దీనితో బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఒకే సీజన్‌లో ముగ్గురు వేర్వేరు భారతీయ ఆటగాళ్లు (హార్దిక్, సూర్య, బుమ్రా) కెప్టెన్లుగా వ్యవహరించడం ఐపీఎల్ చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు కెప్టెన్లను మార్చిన ఐదో జట్టుగా ముంబై నిలిచింది. గతంలో 2008లో ముంబై తరపున హర్భజన్ సింగ్, షాన్ పొల్లాక్, సచిన్ టెండూల్కర్ కెప్టెన్లుగా ఉండగా, ఆ తర్వాత పుణే వారియర్స్ ఇండియా (2013), సన్ రైజర్స్ హైదరాబాద్ (2021), పంజాబ్ కింగ్స్ (2024) ఈ జాబితాలో చేరాయి. అయితే పైన పేర్కొన్న జట్లన్నీ భారతీయులు ఇంకా విదేశీ ఆటగాళ్ల కలయికతో కెప్టెన్లను మార్చగా, ముంబై ఇండియన్స్ మాత్రం ఈసారి ముగ్గురు భారతీయులకే ఆ బాధ్యతలు అప్పగించి సరికొత్త ట్రెండ్ సెట్ చేసింది. వరుస గాయాలు, సీనియర్ల గైర్హాజరీ వల్ల ఈ పరిస్థితి తలెత్తినప్పటికీ, ఇది ముంబై టీమ్ లో ఉన్న లీడర్‌షిప్ డెప్త్‌ను తెలియజేస్తోంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అరంగేట్రం కోసం చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఏకంగా 156 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆయనకు కెప్టెన్ అయ్యే అవకాశం దక్కింది. లీగ్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న రెండో ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. ఈ లిస్టులో రవీంద్ర జడేజా 200 మ్యాచ్‌లతో టాప్ లో ఉండగా, ఇప్పుడు బుమ్రా మనీష్ పాండే (153), అక్షర్ పటేల్ (148), కీరన్ పొలార్డ్ (137) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. టాస్ సమయంలో బుమ్రా ఒక చమత్కారమైన కామెంట్ కూడా చేశాడు. ముంబైకి కెప్టెన్ కాకముందే టీమిండియా టెస్ట్ టీమ్ కు కెప్టెన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నవ్వుతూ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హైలైట్ అవుతున్నాయి. ఈ 2026 సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకు అస్సలు కలిసి రావడం లేదు. వరుస ఓటములతో పాటు నాయకత్వ మార్పులు జట్టును ఇబ్బంది పెడుతున్నాయి. టీమ్ లోని కోర్ గ్రూప్ అలాగే ఉన్నా, కెప్టెన్సీలో స్థిరత్వం లేకపోవడం వల్ల మైదానంలో ప్లానింగ్ కష్టంగా మారుతోంది. అయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా బుమ్రా కెప్టెన్‌గా రావడంతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాన కోచ్ మాహేల జయవర్ధనే పర్యవేక్షణలో ఉన్న ఈ టీమ్, కనీసం మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. ప్లేఆఫ్స్ రేసులో నుంచి ఔట్ అయినప్పటికీ, బుమ్రా లాంటి అగ్రెసివ్ బౌలర్ నాయకత్వంలో ముంబై కొత్త ఉత్సాహంతో ఆడుతుందనే అంచనాలు ఉన్నాయి.

# అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలి

**- టీమిండియా**

**మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్**

జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని టీమిండియా మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ డిమాండ్ చేశాడు. ఈ సీజన్ మొత్తం ఆడకుండా చేయాలని బీసీసీఐని కోరాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ షేర్ చేసిన ఓ వీడియో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలో తిలక్ వర్మను అర్ష్‌దీప్ సింగ్ కర్రోడా అని సంభోదించాడు. 'అరే ఓ కర్రోడా.. సన్‌స్క్రీన్ రాశావా'అని అడిగాడు. అంతటితో ఆగకుండగా.. నమన్ ధీర్‌ను అందగాడని అభివర్ణించాడు. ఈ వీడియో నెట్టింట తీవ్ర దుమారం రేపింది. కొందరు ఈ వీడియోను సరదాగా తీసుకొన్న మరికొందరు మాత్రం జాతి వివక్ష వ్యాఖ్యలుగా పేర్కొంటూ అర్ష్‌దీప్ సింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన శివరామకృష్ణన్.. అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని బీసీసీఐని డిమాండ్ చేశాడు. ఇలాంటి ఘటనలను డ్రెస్సింగ్ రూమ్ జోక్స్‌గా కొట్టిపారేస్తే ఇలాంటి సమస్యలు ఎక్కువ అవుతాయని అభిప్రాయపడ్డాడు.'తిలక్ వర్మ కెరీర్ ఆరంభంలో ఉంది. కాబట్టి ఈ జాతి వివక్ష వ్యాఖ్యలపై స్పందించడు. కానీ బీసీసీఐ.. ఈ వీడియో ప్రూఫ్‌తో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకోవచ్చు. ఇది ఏ మాత్రం ఆట కాదు.. ఇదో వృత్తి. జాతి వివక్ష గురించి చెబితే నన్ను ఎవరూ నమ్మలేదు. ప్రతీ ఒక్కరు నన్ను తిట్టడంతో పాటు ట్రోల్ చేశారు. అర్ష్‌దీప్ సింగ్‌ను ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించాలి. నేను మరోసారి ట్రోలింగ్ గురువుతానని తెలుసు. బీసీసీఐ చర్యలు తీసుకుంటుందంటే.. నా పట్ల జాతి వివక్ష వ్యాఖ్యలు చేసి వారి పేర్లు చెబుతాను. వారిపై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందా 'అని శివమరామకృష్ణ వరుస ట్వీట్స్ చేశాడు. ఈ ఘటన బీసీసీఐని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే ఫ్రాంచైజీలకు ఆఫ్ ఫీల్డ్‌లో ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించి ఏడు గైడ్‌లైన్స్‌ను బీసీసీఐ జారి చేసింది. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకుంటారా లేక చూసి చూనట్లు వదిలేస్తారా అనేది తీవ్ర చర్చనీయాంశమైంది.

# బీసీసీఐ రూల్స్‌లో ఊహించని ట్విస్ట్!



ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మే 24తో లీగ్ దశ మ్యాచ్‌లు ముగియనుండగా.. మే 26 నుంచి ప్లేఆఫ్స్ సమరం మొదలవుతుంది. అయితే ఈ కీలక మ్యాచ్‌లకు వర్షం ముప్పు పొంచి ఉండటంతో క్రికెట్ అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించి బీసీసీఐ రూపొందించిన ప్రత్యేక నిబంధనల గురించి తెలుసుకుందాం. సాధారణంగా నాకౌట్ మ్యాచ్‌లన్నింటికీ రిజర్వ్ డే ఉంటుందని అందరూ భావిస్తారు. కానీ బీసీసీఐ నిబంధనల ప్రకారం క్వాలిఫయర్-1, ఎలిమినేటర్, క్వాలిఫయర్-2 మ్యాచ్‌లకు రిజర్వ్ డేలు లేవు. కేవలం ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే కేటాయించబడింది. అంటే మొదటి మూడు నాకౌట్ మ్యాచ్‌లను ఏ రోజున నిర్ణయించారో అదే రోజున ఫలితాన్ని తేల్చాల్సి ఉంటుంది. వర్షం పడితే ఆటను పూర్తి చేయడానికి లీగ్ మ్యాచ్‌ల కంటే అదనంగా 120 నిమిషాల సమయం కేటాయిస్తారు. ఒకవేళ ప్లేఆఫ్ మ్యాచ్ జరిగే రోజున వర్షం కురిస్తే అంపైర్లు మొదట 20 ఓవర్ల పూర్తి మ్యాచ్ నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. అది సాధ్యం కాకపోతే ఓవర్లను తగ్గిస్తూ వచ్చి కనీసం 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ జరిగేలా చూస్తారు. ఒకవేళ 5 ఓవర్ల మ్యాచ్ కూడా జరగని పక్షంలో కనీసం ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించే అవకాశం ఉందో లేదో పరిశీలిస్తారు. మైదానం పరిస్థితి సహకరిస్తే సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. అదనపు సమయం తర్వాత కూడా వర్షం తగ్గకపోతే లేదా సూపర్ ఓవర్ కూడా నిర్వహించే అవకాశం లేకపోతే, బీసీసీఐ నిబంధనల ప్రకారం లీగ్ దశలో సాధించిన పాయింట్ల పట్టిక కీలకంగా మారుతుంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు, క్వాలిఫైయర్-1లో మొదటి, రెండో స్థానాల్లోని జట్ల మధ్య మ్యాచ్ వర్షం వల్ల రద్దయితే, టేబుల్ టాపర్‌గా ఉన్న జట్టును నేరుగా ఫైనల్‌కు పంపిస్తారు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. మిగిలిన మ్యాచ్‌లతో పోలిస్తే ఫైనల్‌కు రూల్స్ కాస్త సరళంగా ఉంటాయి. ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉన్నందున నిర్ణీత రోజున వర్షం వస్తే మరుసటి రోజు ఆటను కొనసాగిస్తారు. ఒకవేళ ఫైనల్ రోజున మ్యాచ్ సగం జరిగాక ఆగిపోతే.. రిజర్వ్ డే నాడు అక్కడి నుంచే ఆట ప్రారంభమవుతుంది. రిజర్వ్ డే నాడు కూడా వర్షం కారణంగా కనీసం 5 ఓవర్ల ఆట లేదా సూపర్ ఓవర్ సాధ్యపడకపోతే, అప్పుడు లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌లో ఉన్న జట్టును ఐపీఎల్ 2026 ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.




# దేవదత్ పడిక్కల్, షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం



ఆర్సీబీ జట్టుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఆటపరంగానే కాకుండా ఆర్సీబీ ప్లేయర్ల వ్యక్తిగత విషయాలపై కూడా నెటిజన్లు ఎప్పుడూ ఆసక్తి చూపిస్తుంటారు. తాజాగా ఆర్సీబీ స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్, పంజాబీ చిత్ర పరిశ్రమలో పాపులర్ అయిన షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. గత కొంతకాలంగా షెహనాజ్ గిల్ తరచుగా ఆర్సీబీ మ్యాచ్‌లకు హాజరవుతూ స్టేడియంలో కనిపిస్తున్నారు. సాధారణంగా సినీ ప్రముఖులు మ్యాచ్ లకు రావడం సహజమే అయినా షెహనాజ్ గిల్ ప్రత్యేకంగా దేవదత్ పడిక్కల్‌ను ఉత్సాహపరుస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. అంతేకాకుండా షెహనాజ్ గిల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్ స్టైల్ అంటే చాలా ఇష్టమని.. అతను ఆడుతుంటే చూడముచ్చటగా ఉంటుందని మనసులో మాట బయటపెట్టింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది. తాజాగా షెహనాజ్ గిల్ తన ఇన్‌స్టా ఖాతాలో చేసిన ఓ పోస్ట్ ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. "నా మనసు ఆర్సీబీలో ఉంది, నా జీవితం పంజాబ్‌లో ఉంది. పంజాబీలు తమ మనసుకు నచ్చిన చోట ప్రాణాలను సైతం ఇవ్వగలరు" అని ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ఆమె 'ఆర్సీబీ' అని స్పష్టంగా ప్రస్తావించడం, అందులోనూ తన మనసు అక్కడే ఉందని చెప్పడంతో నెటిజన్లు ఓ అంచనాకు వచ్చేశారు. దేవదత్ పడిక్కల్‌ను ఉద్దేశించే ఆమె ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ డేటింగ్ వార్తలు గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్నప్పటికీ.. అటు దేవదత్ పడిక్కల్ కానీ, ఇటు షెహనాజ్ గిల్ కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మౌనం అర్థాంగీకారం అని కొందరు అంటుంటే, కేవలం స్నేహం వల్లే షెహనాజ్ అలా రాసి ఉంటుందని మరికొందరు వాదిస్తున్నారు. ఏది ఏమైనా, వీరిద్దరి మధ్య ఏదో నడుస్తోందన్న వార్త మాత్రం ప్రస్తుతం క్రికెట్, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలి

**- టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్**



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పరిస్థితి నిరాశజనకంగా ఉంది. ఆట కంటే కూడా జట్టు లోపల జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా కెప్టెన్ హార్దిక్ పాండ్య చుట్టూ ఏదో ఒక వివాదం తిరుగుతూనే ఉంది. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఆడకపోవడంపై రకరకాల చర్చలు మొదలయ్యాయి. అధికారికంగా వెన్నునొప్పి అని చెబుతున్నా, తెర వెనుక కథ వేరే ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబయి మేనేజ్‌మెంట్ హార్దిక్ విషయంలో ఒక కఠినమైన నిర్ణయం తీసుకోవాలి అని సెహ్వాగ్ సూచించారు. ముంబయి ఇండియన్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్ పాండ్యకు, మిగిలిన ఆటగాళ్లకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీనిపై సెహ్వాగ్ స్పందిస్తూ ఒకవేళ ఈ రూమర్స్ నిజమైతే ముంబయి ఇండియన్స్ వెంటనే హార్దిక్‌ను జట్టు నుంచి రిలీజ్ చేయాలి అని అభిప్రాయపడ్డారు. జట్టులో క్రమశిక్షణ, సమన్వయం లేనప్పుడు ఎంతటి స్టార్ ప్లేయర్ ఉన్నా ప్రయోజనం ఉండదు అని సెహ్వాగ్ పేర్కొన్నారు. అయితే ఈ వార్తలు నిజమో కాదో తనకు తెలియదని, ఒకవేళ నిజం అని తేలితే మాత్రం కఠినంగా ఉండాలి అని ముంబయికి సూచించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా ఆడలేదు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టు పగ్గాలు చేపట్టారు. బుమ్రా కెప్టెన్సీలో ముంబయి అద్భుత విజయాన్ని అందుకుని ఈ సీజన్‌లో నాలుగో గెలుపును నమోదు చేసింది. హార్దిక్ లేకపోయినా జట్టు గెలవడంతో, ఆయన అవసరం టీమ్‌కు ఉందా లేదా అన్న చర్చ మొదలైంది. అయితే సెహ్వాగ్ మాత్రం క్రికెట్ పరంగా చూస్తే హార్దిక్ చాలా విలువైన ప్లేయర్ అని, కేవలం ఆటను బట్టి చూస్తే ఆయనను కచ్చితంగా రిటైన్ చేసుకోవాలి అని అన్నారు. సెహ్వాగ్ తన వివరణలో హార్దిక్ పాండ్య మార్కెట్ వాల్యూ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో రిషబ్ పంత్ 27 కోట్లతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నారు. హార్దిక్‌కు ఇప్పుడు వస్తున్న 16 కోట్లు చాలా తక్కువ అని, నిజానికి అతను కూడా 27 కోట్ల విలువైన ఆటగాడే అని సెహ్వాగ్ ప్రశంసించారు. హార్దిక్ గతంలో ముంబయిలో సాధారణ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కూడా అద్భుతంగా రాణించారు అని, ఆయన ఆల్‌రౌండ్ ప్రతిభ జట్టుకు ఎప్పుడూ అవసరమే అని సెహ్వాగ్ గుర్తు చేశారు. డ్రెస్సింగ్ రూమ్‌లో తేడాలు ఉన్నాయనే వార్తలను సెహ్వాగ్ కొట్టిపారేయలేదు. ఒకవేళ చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి అని ముంబయికి సలహా ఇచ్చారు. "క్రికెట్ అనేది టీమ్ గేమ్ అక్కడ విభేదాలకు తావు ఉండకూడదు. హార్దిక్ పాండ్య వంటి క్వాలిటీ ప్లేయర్ ముంబయిలో ఉండటం జట్టుకు ఎంతో బలం. వ్యక్తిగత ఇగోలను పక్కన పెట్టి జట్టు కోసం ఆడాలి" అని సెహ్వాగ్ సూచించారు.

సెహ్వాగ్ లాంటి సీనియర్ క్రికెటర్ హార్దిక్‌ను రిలీజ్ చేయాలి అని అనడం ముంబయి ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న నేపథ్యంలో ముంబయి ఎవరిని రిటైన్ చేసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్స్ ఉన్న జట్టులో హార్దిక్ నాయకత్వంపై వ్యతిరేకత ఉందని వార్తలు వస్తున్నాయి. మరి మేనేజ్‌మెంట్ సెహ్వాగ్ అన్నట్లుగా హార్దిక్‌ను వదిలేస్తుందా లేక విభేదాలను సెట్ చేసి మళ్ళీ ఆయనకే పగ్గాలు ఇస్తుందా అన్నది వేచి చూడాలి.

# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని




ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. దర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్ధంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷-లకైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.

# పర్సంటేజీ విధానంపై కమిటీ

## 15 మందితో కమిటీ వేయాలని ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయం

## రెండు నెలల్లో సమస్య పరిష్కారమవుతుందన్న సి.కల్యాణ్



సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో పర్సంటేజీ విధానానికి సంబంధించిన అంశంపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానాన్ని అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తుండగా, నిర్మాతలు అందుకు అంగీకరించడం లేదు. వివాదం ముదురుతుండటంతో వాణిజ్య మండలి అధ్యక్షుడు డి.సురేశ్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానంపై కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 15 మందితో కమిటీ వేయాలని నిర్ణయించిన ఫిల్మ్ ఛాంబర్, రెండు నెలల్లో నివేదికను సిద్ధం చేయాలని కమిటీకి సూచించనుంది. కమిటీలో ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు ఎగ్జిబిటర్లు, ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు ఉంటారు.
ఈ అంశంపై నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈ సమస్య రెండు నెలల్లో పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సినిమాల విడుదలకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు. కమిటీలో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు ఐదుగురు చొప్పున ఉంటారని వెల్లడించారు. ఈ సమావేశానికి అల్లు అరవింద్, మైత్రి రవి, సి.కల్యాణ్, దిల్ రాజు సహా 50 మంది నిర్మాతలు హాజరయ్యారు. ఎగ్జిబిటర్ల తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ వచ్చారు.

# దర్శకుడిగా రామ్ పోతినేని..

## బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కు అదిరిపోయే సర్‌ప్రైజ్!




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఒక ఊహించని కానుక ఇచ్చారు. నటుడిగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయన, ఇప్పుడు దర్శకుడిగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తన 23వ చిత్రం తో మెగా ఫోన్ పట్టనున్నట్లు వెల్లడించడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈ చిత్రాన్ని ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఇందులోని 'వీర' అనే పవర్ ఫుల్ పాత్రలో రామ్ కనిపించనున్నారు. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ పోస్టర్‌ను బట్టి రామ్ ఒక ఇంటెన్స్ పాత్రతో రాబోతున్నారని అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కుటుంబానికి చెందిన 'స్రవంతి మూవీస్' బ్యానర్ ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' పేరుతో కొత్త నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఈ బ్యానర్‌పై రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. దర్శకుడిగా తన తొలి అడుగుపై రామ్ స్పందిస్తూ.. "ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు" అంటూ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. భారీ అంచనాల మధ్య రూపొందనున్న ఈ చిత్రం 2026 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'రాంబుజ్జి'కి హాయ్ చెప్పండి...

## 'పెద్ది' నుంచి మరో గ్లింప్స్ వీడియో రిలీజ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' నుంచి చిత్రబృందం కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి వచ్చిన ఈ కొత్త అప్‌డేట్ సోషల్ మీడియాలో అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో 'రాంబుజ్జి' అనే శక్తివంతమైన పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ నటిస్తుండడం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించి గ్లింప్స్ వీడియోను చిత్ర బృందం సోషల్ మీడియాలో పంచుకుంది. "రాంబుజ్జికి హాయ్ చెప్పండి" అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దివ్యేందు 'పెద్ది'లో తనదైన శైలిలో నటించినట్టు గ్లింప్స్ చెబుతోంది. "ఇక అసలు ఆట మొదలవ్వబోతోంది" అంటూ చిత్రబృందం పోస్ట్ చేయడంతో ప్రమోషన్స్‌లో వేగం పుంజుకుంది. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు తెలిపారు. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వేసవి కానుకగా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలయ్యే ఈ సినిమా కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గర్భవతిగా ఉన్నా? కఠినమైన షెడ్యూల్!



బాలీవుడ్ అగ్ర నటి దీపికా పదుకొనే వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని మరోసారి నిరూపించుకున్నారు. ప్రస్తుతం గర్భవతిగా ఉన్నా దీపిక కెరీర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. తాజాగా షారుఖ్ ఖాన్‌తో కలిసి నటిస్తోన్న -కింగ్- సినిమా షూటింగ్ నిమిత్తం దక్షిణాఫ్రికా వెళ్లిన దీపిక అక్కడ అత్యంత కఠినమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని విజయవంతంగా భారత్‌కు తిరిగి వచ్చారు. సాధారణంగా గర్భ ధారణ సమయంలో సుదూర ప్రయాణాలు చేయడం అదీ కఠినమైన షూటింగ్ షెడ్యూల్స్‌లో పాల్గొనడం శారీరకంగా ఎంతో శ్రమతో కూడుకున్న పని. కానీ దీపిక మాత్రం దక్షిణాఫ్రికాలోని క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా పాత్రకు పూర్తి న్యాయం చేశారు. -కింగ్- సినిమా షూటింగ్ షెడ్యూల్ ఎంతో టఫ్ అని తెలిసినా ఎక్కడా అసౌకర్యానికి లోనుకాకుండా సన్నివేశాలను పూర్తి చేయడం చిత్ర యూనిట్‌ను ఆశ్చర్యపరిచింది. దీపికలోని పట్టుదల నేటి తరం నటీమణులకు గొప్ప ఉదాహరణగా చెప్పొచ్చు. దీపిక ఇలా గర్భవతిగా ఉండి షూటింగ్‌లో పాల్గొనడం ఇది రెండవసారి కావడం విశేషం. తొలిసారి గర్భం దాల్చిన సమయంలో కూడా ఇదే తరహాలో దీపిక వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించారు. ఆనాటి అనుభవం ఇప్పుడామెకు ఎంతో తోడ్పడింది. గర్భధారణ సమయంలో శరీరంలో వచ్చే మార్పులను, అలసటను తట్టుకుంటూనే కెమెరా ముందుకు వచ్చి పర్ఫెక్ట్ షాట్స్ ఇవ్వడం ఆమెకు అలవాటుగా మారింది. అందుకే -కింగ్- కఠినమైన షెడ్యూల్‌ను కూడా ఎంతో ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోగలిగారు. ఈ ప్రయాణంలో దీపికాకు బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నుండి అద్భుతమైన మద్దతు లభించింది. షూటింగ్ స్పాట్‌లో దీపికాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా షారుఖ్ అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గర్భవతికి అవసరమైన వైద్య సదుపాయాల నుండి ప్రత్యేక ఆహారం వరకు అన్ని సౌకర్యాలను సెట్స్‌లో అందుబాటులో ఉంచారు. నటుడిగానే కాకుండా మంచి మిత్రుడిగా షారుఖ్ అందించిన తోడ్పాటు వల్లే తాను ఈ టఫ్ షెడ్యూల్‌ను సునాయాసంగా పూర్తి చేయగలిగానని దీపికా సన్నిహిత వర్గాల సమాచారం. దక్షిణాఫ్రికా ముగిసినా? దీపికాకు విశ్రాంతి దొరికేలా లేదు. త్వరలోనే తదుపరి చిత్రం -రాకా-షూటింగ్‌లో కూడా జాయిన్ కావాల్సి ఉంది. గడువు సమీపిస్తున్నా ప్రాజెక్టులు ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో దీపిక నిరంతరం శ్రమిస్తున్నారు. -కింగ్-, -రాకా- వంటి భారీ చిత్రాల్లో దీపిక పోషిస్తున్న పాత్రలు ఆమె కెరీర్‌లో మైలురాళ్లుగా నిలుస్తాయని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వ్యక్తిగత జీవితంలో మధుర క్షణాలను ఆస్వాదిస్తూనే వృత్తిని దైవంగా భావించే అమ్మడి తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. దీపిక మాతృత్వం - కెరీర్ మధ్య చక్కని సమతుల్యతను పాటిస్తున్నారు. ఓవైపు ఇంటి మహాలక్ష్మి రాక కోసం ఎదురుచూస్తూనే మరోవైపు వెండితెరపై తన ముద్రను పదిలం చేసుకుంటున్నారు.

# ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్ప



తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. సంగీతాన్ని సాయి అభ్యంకర్ అందించారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com